స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 318 :: హైదరాబాద్ గురువారం 7 - 12 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101583

వయో వృద్ధులకు పెన్షన్లు

న్యూఢిల్లీ, డిసెం 6

వృద్ధులకు పెన్షన్ యిచ్చే పథకాలు ఉత్తర ప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో ఇదివరకే అమలులో ఉన్నాయనీ, ఇట్టిపథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిందనీ మద్రాసు ప్రభుత్వం కూడా ఇదేరకమైన పథకాన్ని పరిశీలిస్తున్నదనీ, శక్తి గడవని వికలాంగులకు పంజాబు ప్రభుత్వం ఆసాధ గృహాలను గూడా నెలకొల్పినదనీ కేంద్ర కార్మిక ఉప మంత్రి (శ్రీ) అబిద్ అలీ ఇవాళ లోకసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో తెలియ చేశారు. నిరాశ్రయులైన వృద్ధులు, వికలాంగులకు సహాయంచేసే నిమిత్తం 2 కోట్ల రూపాయలలో ఒక పథకం తృతీయ ప్రణాళికలో చేర్చాలనీ పథకం వివరాలు ఖరారు చేస్తున్నారని కూడా చెప్పారు.

మూసీ ప్రాజెక్టు 1962 జూన్ నాటికి పూర్తి

నల్లగొండ, డిసెం 6; మొదటి ప్రణాళికాకాలంలో నల్లగొండ జిల్లాలో చేపట్టబడిన రు.2.46 కోట్ల మూసీ ప్రాజెక్టు 1962 జూన్ ఆఖరుకు పూర్తి అవుతుంది. ఇది సూర్యాపేట నల్లగొండ మిర్యాలగూడెం తాలూకాల్లో 88 ఎకరాల భూమికి నీటిని సరఫరాచేస్తుంది. ఇందు వల్ల 21 వేల టన్నుల ఆహార ధాన్యాలు పండగలవని అంచనా.

1958-59 నుండి మూసీ ప్రాజెక్టు క్రింద ఆయాకట్టు అభివృద్ధిపరచబడుతున్నది ఆ సంవత్సరం 8 వేల ఎకరాలకు 1959-60లో 6 వేల ఎకరాలకు నీరు ఇవ్వబడగా వర్తమాన సంవత్సరంలో 15 వేల ఎకరాలకు నీరు ఇవ్వబడుతున్నది. 1962-63లో 35 వేల ఎకరాల భూమి దీనిక్రింద అభివృద్ధి పరచబడగలదు.

కటాంగాలో సమితి సైనికచర్యకు యు. ఎస్. మద్దతు



రోదసీ ప్రథమ యాత్రికుడు యూరీ గగారిన్ రేవ తేదిన హైద్రాబాదుకు వచ్చినప్పుడు రాజభవన్‌లో గవర్నర్ శ్రీ భీమసేన సచార్‌తో మాట్లాడుతున్న దృశ్యం. పీఠరుపుటి ప్రక్కన గగారిన్ దుబాసీఉన్నాడు.

విజయనగర్ కాలనీలో ఘోర హత్య

25 సంవత్సరాల స్త్రీ చంపబడిన వైనం

హైదరాబాద్, డిసెం 6

విజయనగర కాలనీలో నిన్న మధ్యాహ్నం ఒకప్రభుత్వ ఉన్నతాధికారి భార్య శ్రీమతి సూర్యనారాయణమ్మ అతిఘోరమైనవిధంగా హత్యచేయబడింది. హంతకుడు శవాన్ని వంటగదిలో దాచిపోయాడు. వంటిపై 8 కత్తిపోట్లున్నాయి.

పోలీస్ వారు హంతకుని పట్టుకొనేందుకై మద్రాసునుండి రెండు కుక్కలు తెప్పిస్తున్నారు. సూర్యనారాయణమ్మ వయస్సు 25 సంవత్సరాలు. హత్య నిన్న మధ్యాహ్నం ఒంటిగంట 3 గంటల మధ్యజరిగి ఉంటుందని ఒంటిగంటప్పుడు పోస్టు బంట్రోతు ఈమెను చూచాడని చెప్పబడుతున్నది. బాలామణి అను పనికత్తెవచ్చి చూచేవరకు ఈ హత్యోదంతం బయట పడలేదు. పోలీసులకు హంతకుడు వదలి వెళ్ళిన కత్తి దొరికింది. ఈమె చేతులకు గల ఆరు బంగారు గాజులను పెట్టెలోగల గొలుసును మరికొన్ని విలువగల వస్తువులనుతీసుకొనివెళ్ళాడు. ఇంటివస్తువులన్నీ చిరదరవందరగా పడవేసి వున్నాయి. హత్యచేయడం వల్ల హంతకునిమతిస్థిమితం తప్పిందే మో లేక ఆమె హంతకునితో పోరాడిందో అట్లున్న కుత్తుక మీద బజాలమీద ఎనిమిది కత్తిపోట్లు ఉన్నాయి. పోస్టు మార్టమ్‌కు మృతదేహం పంపబడింది. పోలీస్ దర్యాప్తు ప్రారంభమైనది.

శ్రీ నాథ్‌పాయ్‌కు స్పీకర్ మందలింపు

న్యూఢిల్లీ, డిసెం 6

ఎన్నికలసందర్భంలో అధికారంలో ఉన్న పక్షాన్ని అపఖ్యాతిపాలు చేయాలని ప్రయత్నిస్తున్నట్లు లోకసభలో ఈవేళ శ్రీ నాథ్‌పాయ్ (పి.ఎస్.పి)ని స్పీకర్ శ్రీఅయ్యంగార్ మందలించారు.

కాంగ్రెసు ఎన్నికలనిధికోసం ప్రతి పంచదార బస్తాకు లెవీవసూలుచేసి పంపాలన్న ఆదేశం అమలు జరుగుతున్నందున వేజ్‌బోర్డు సిఫార్సులు పంచదార ఫ్యాక్టరీలలో అమలుకావటము లేదని మహారాష్ట్ర పత్రికలలోవచ్చిన విమర్శలు నిజమేనా అని శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించగా కాంగ్రెస్ సభ్యులు ఆక్షేపణలెలుపుతూ ఈ ఆరోపణలను ఉపసంహరించుకోవాలని శ్రీ నాథ్‌పాయ్‌ను కోరారు.

స్పీకర్ శ్రీ అయ్యంగార్ ఎన్నికల సందర్భంగా ఇటువంటి ప్రకటనలేస్తూ ఏదోవిధంగా అన్ని విషయాలనూ ఎన్నికలకు ముడిపెట్టేతత్వం కనిపిస్తున్నదన్నారు.

పత్రికలలో వచ్చేఅంశాల్ని బట్టి అపఖ్యాతికర ప్రసంగాలు చేయరాదని గత 20, 30 సంవత్సరాలుగా ఉన్న సంప్రదాయాన్ని శ్రీ మహావీర్ త్యాగి స్పీకర్ దృష్టికి తెచ్చారు. వెంటనే శ్రీ నాథ్‌పాయ్ శ్రీ త్యాగితో చర్చకు పూనుకున్నారు. అప్పుడు స్పీకర్ "కావాలంటే ఆయనను బయట కెళ్ళి చర్చించుకోమను" అని మందలించారు.

సమితి విమానాలచే కటాంగా సైనిక స్థావరాలపై దాడులు

యునైటెడ్ స్టేట్సు ఫ్రాన్సులకు షోంబేవిజ్ఞప్తి

ఎలిజబెత్‌విల్లి, డిసెం 6

కటాంగా సైన్యం సమితిబలాలపై విమానదాడిని ప్రారంభించినందు వలన సమితి స్వీడిష్ ఫైటర్ విమానాలను, ఇండియన్ బాంబర్‌లను ఉపయోగంలోనికి తెచ్చింది. సమితి విమానాలు కోల్వెజిజోడాట్‌విల్లి స్థావరాలపై నేడు బాంబులు వేశాయి.

సమితి సైన్యాలతో పోరాడుతున్న కటాంగాసైనికులవద్ద పుష్కలముగా భారీఆయుధాలు ఉన్నవనీ, వారికి యూరోపియన్ సివిలియన్‌లు తోడ్పడుతున్నారని తెలుస్తున్నది. ఎలిజబెత్‌విల్లిలో జరుగుతున్న పోరాటములో ఇప్పటివరకు సమితి వైపు 50 మంది చనిపోయారని కటాంగా రేడియో ప్రచారంచేస్తున్నది.

కసై రాష్ట్రంలోని లులాబర్గులో ఉంచబడిన స్వీడిష్ మరియు భారత జెట్ విమానాలు కటాంగాలో సమితి జరుపుతున్న పోరాటంలో నేటినుండి ఉపయోగించుకోబడుతున్నాయి. కటాంగా సమితి వటాలాలపై విమానదాడుల ప్రారంభించడం వలన సమితి సైన్యాలు ఇట్టిచర్యను తీసుకోవలసిన ఆవశ్యకత ఏర్పడింది. కోల్వెజి స్థావరముపై సమితి విమానాలు దాడి చేశాయి. సమితికి కాంగోలో ఐదుస్వీడిష్ జెట్ విమానాలు, ఆరు ఇండియన్ బాంబర్లు ఉన్నాయి. ప్యారిస్ నుండి కటాంగా అధ్యక్షుడు షోంబే ఒకప్రకటనచేస్తూ కటాంగా సమస్యా పరిష్కారానికి తమకు ఒక్కఫ్రాన్స్‌పైనే ఆశ కలదన్నాడు.

ఎలిజబెత్‌విల్లిలోను పోరాటం తీవ్రముగా సాగుతూనే ఉన్నది. కటాంగా సైనికుల చేతులలో ఇంతకుపూర్వం పట్టుబడిన 16 గురు సమితి ఖయిదీలు ఉన్నారు.

సమితికి యు.ఎస్. తోడ్పాటు

లియోపాల్డువిల్లి నుండి ఎలిజబెత్‌విల్లికి యునైటెడ్‌స్టేట్సు ఎయిర్ ఫోర్స్ రవాణా విమానాలలో సమితి సైనికులు ఆయుధ సామగ్రి చేర్చబడుతున్నది. నేడు ఒక్కొక్కటి 15 నిముషాలవ్యవధితో ఆరుగ్లోబ్‌మాస్టర్ విమానాలు ఎలిజబెత్‌విల్లికి లియోపాల్డువిల్లి నుండి సమితి సైనికుల చేరవేశాయి. ఎలిజబెత్‌విల్లికి చేరవేయబడిన వారు ఐరిష్ సైనికులు. యునైటెడ్ స్టేట్సు సమితి ఉపయోగానికై ఆరు రవాణా విమానాల పంపింది.

శామినాలోగల సమితి స్థావరము వైపు కటాంగా సైనికులు కేంద్రీకృతమవుతున్నారని తాజావార్త. ఇప్పటివరకు సమితి సైనికులపై కొన్ని కాల్పుల జరిపారు వీరు.

కటాంగాలో సమితికి సహాయంగా యునైటెడ్‌స్టేట్సుతనవిమానాలవాడ రాదని కటాంగా అధ్యక్షుడు షోంబే ప్రెసిడెంటుకెన్నడికిఒకవిజ్ఞప్తిచేశాడు. షోంబే మరికొన్ని దేశాలకు గూడా ఇట్టి విజ్ఞప్తినే చేశాడు. ప్యారిస్‌లో గల షోంబేకు ఎలిజబెత్‌విల్లిలోని కటాంగా అధికారులు యుద్ధ పరిస్థితిని ఎప్పటికప్పుడు అందచేస్తూనే ఉన్నారు

శతఘ్ని కాల్పులకు గుర్ఖా శిబిరం దగ్ధం

సమితి, కటాంగా సేనలమధ్య నిన్న ప్రారంభమైన యుద్ధం రాత్రి అంతా సాగుతూనే ఉంది. తుపాకి కాల్పులే కాక శతఘ్ని కాల్పులుకూడా జరిగాయి. ఈశతఘ్ని కాల్పుల ఫలితంగా గుర్ఖాదళ శిబిరం దగ్ధమైంది.

ఈ ఉదయము కటాంగా విమాన మొకటిఎలిజబెత్‌విల్లివిమానాశ్రయము మీద మూడు బాంబుల్ని పడవేసిందనీ నష్టము జరుగలేదనీ సమితి వర్గాలు ప్రకటించాయి. గుర్ఖాశిబిరమే సమితి కేంద్రముగా ఉంటూ ఎలిజబెత్ విల్ విమానాశ్రయాన్ని స్వాధీనములో ఉంచుకుంటున్నది.

యుద్ధవిరమణ ముగిసినట్లేనని లియోపాల్డువిల్ నుండి అదనపు సేనలు పంపబడినట్లు వర్తమానము వచ్చిందనీ ఇందుకు తామే సంతోషిస్తున్నామని బ్రిగేడియర్ సింగప్పరాజా నేడన్నారు.

పాత విమానాశ్రయమువద్ద శీఘ్ర యుద్ధము నేటి ఉదయముకూడా జరిగిందట.

ఇండియా-చైనా సరిహద్దు

జాగ్రత్తగా ఉండాలని రాజాజీ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెం 6

గోవావైపు సైనిక బందోబస్తును పెంచడంవల్ల ఇండియా-చైనా సరిహద్దు విషయమై ఏ పొరపాటూ తగదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేశాడు. గోవా పరిస్థితిని ఊతగా తీసుకొని చైనా మన భూభాగంపై మరింత దురాక్రమణ జరుపడానికి తావు ఇవ్వరాదని జనరల్ ఎన్నికలముందు ప్రభుత్వం తన బలాన్ని ప్రదర్శించుటకు పూనుకోవడం వల్ల ప్రమాదాలకు దారితీయవచ్చని ప్రభుత్వముల ఆశయము ఇది కాదాదని రాజాజీ సూచించారు.

టిబెట్‌పై చైనాతో ఒప్పందం

బొంబాయి, డిసెం 6

చైనా మన భూభాగాన్ని ఆక్రమించుకోవడమేకాక ఇంకా దురాక్రమణ జరుపుతానంటూ బెదరిస్తున్నందున టిబెట్‌పై 1954లో చేసుకున్న ఒప్పందాన్ని పునరుద్ధరించడానికై చైనా ఇచ్చినవిలువును అంగీకరించ గూడదని పి.ఎస్.పి. చైర్‌మెన్ ఆశోక మెహతా ఒక ప్రకటనచేశాడు

శాసనసభ ప్రశ్నోత్తరాలు

1961-62లో 175 గ్రామాలకు విద్యుత్తు 15,500 శిక్షణ పొందని టీచర్లు

హైదరాబాద్, డిసెంబర్ 6

రాష్ట్రంలో కుల, మత సంకుచిత శ్వాల నిర్మూలనకు ప్రభుత్వ పరిశీలనలో పథకమేదీ లేదని నేడుశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య చెప్పారు.

సచివాలయంలోని గెజెటెడ్ అధికారులు ఒక ప్రత్యేక పదవిలో రెండు లేక మూడు సంవత్సరాలకన్నా అధికంగా వుండగూడదని ప్రభుత్వంచేసిన ఉత్తర్వులేవీ లేవని ఆయన శ్రీరాజగోపాల్ నాయుడుకు సమాధానమిచ్చారు.

శ్రీ రాజగోపాల్ వేసిన మరో ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ నెల్లూరు జిల్లా ఆలేటిపాడు గ్రామ మునసబు యింటినుండి 1961 మార్చి 29న రాత్రిపూట ఆయన సేకరించిన రు. 70 రెవిన్యూ, రికార్డులు దొంగిలించబడినమాట వాస్తవమేనని రికార్డులు దొరికినవి కాని డబ్బురాబట్టబడలేదని, అట్టి డబ్బును మునసబు స్వయంగా ప్రభుత్వానికి చెల్లించారని చెప్పారు.

శ్రీ వేమయ్య ప్రశ్నకు పబ్లిక్ వర్క్సుమంత్రి ప్రత్యుత్తరమిస్తూ 1961 మార్చి మాసాంతమునకు రాష్ట్రంలో 3248 గ్రామాలకు విద్యుత్తుసౌకర్యం కలిగించబడిందని, 1961-62లో 150 ఆంధ్ర గ్రామాలలోను, 22 లేక 25 తెలంగాణ గ్రామాలలోను విద్యుత్తును సరఫరా చేయుటకు రాష్ట్ర విద్యుత్తుబోర్డు బడ్జెటు కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో 17,878 వ్యవసాయ సర్వీస్‌లు వున్నాయని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో వివిధ పాఠశాలలందు 15,500 మంది శిక్షణ పొందని ఉపాధ్యాయులు పనిచేయుచున్నారని, అందు 10 వేల మందికి 3వ ప్రణాళికాంతానికి శిక్షణ గరపబడుతుందని, మిగిలిన వారిలో సంవత్సరానికి 2 వేల మంది చొప్పున ఆ తర్వాతి సంవత్సరాల్లో శిక్షణ గరపబడుతుందని శ్రీవేమయ్య ప్రశ్నకు విద్యా మంత్రి సమాధానమిచ్చారు. మరో ప్రశ్నకు సహకార మంత్రి జవాబిస్తూ సహకారశాఖ పరిపాలన శాఖనుండి ఆడిట్ విభాగాన్ని విడదీయు పథకం రాష్ట్ర మంత్రిమండలిలో అమలు పరచబడుచున్నదన్నారు. ఇంకొక ప్రశ్నకు సాంఘిక సంక్షేమమంత్రిణి ప్రత్యుత్తరమిస్తూ శ్రీ రాఘవయ్య అడ్వొకేటు ఆధ్యక్షతన ఆంధ్ర ప్రదేశ్ కొండతెగల విచారణా సంఘం యేర్పాటు చేయబడిందని అన్నారు.

తెలంగాణలో మద్యనిషేధాని అమలుపరచుటలో రాష్ట్రప్రభుత్వానికి కలుగు నష్టంలో కొంత భాగాన్ని భరిస్తామని కేంద్రం ఇంతవరకేమీ తెలియచేయలేదని మంత్రి శ్రీకొండాలక్ష్మణ్ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మూసీ ప్రాజెక్టు డాక్, కెనాల్స్ విభాగాలలోను మరియు, హైమెషినరీ, రవాణా, పవర్, పంప్ విభాగాలలోను పనిచేయుచున్నట్టి 49 గురు 1960లో తొలగించబడ్డారని పబ్లిక్ వర్క్సుమంత్రి నేడు శాసన సభలో ఒక సభ్యునకు సమాధానమిచ్చారు.

తొలగించబడిన వారంతా రోజుకూలీపై పనిచేయువారని, సెక్యూరిటీ డిపాజిట్లు వాపస్ యివ్వబడినవని వర్కు-చార్జ్డ్ ఉద్యోగులు కేవలం తాత్కాలికంగా నియమింపబడతారని, తొలగించుటకుముందు కొన్ని సందర్భాలలోతప్ప నోటీసుయివ్వబడదని గ్రాట్యుటీకి గూడ వారు అర్హులు కారని, తొలగించబడినవారు యోగ్యులైనచో ఇతర ప్రాజెక్టుల్లో వీలునుబట్టి ఉద్యోగాలు కల్పించబడతాయని, ఉద్యోగాలు తాత్కాలికమైన వైనందున బదిలీచేయుట వుండదని ఆయన తెలిపారు.

బాంకాక్‌లో సమితి సాంకేతిక గోష్ఠులు

ప్రతినిధులుగా భారత ఇంజినీర్లు

న్యూఢిల్లీ, డిసెం 6

ఆసియా దూరప్రాచ్యఆర్థికసంఘం ఆధ్వర్యాన 1961 డిసెంబరు మాసములో బాంకాక్‌లో జరిగే రెండు ప్రాంతీయ గోష్ఠులలో భారతప్రభుత్వ ప్రతినిధులుకూడా పాల్గొంటారు.

విద్యుచ్ఛక్తి సౌకర్యాలఅభివృద్ధిపై జరిగే సమితి ప్రాంతీయ గోష్ఠిలో భారత ప్రతినిధిగా కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం సభ్యులు శ్రీ టి. ఎన్. ఇచ్చానీ పాల్గొంటారు. ఈ గోష్ఠి తర్వాత డిసెంబరు 6వతేదీనుంచి డిసెంబరు 22వ తేదీవరకు విద్యుచ్ఛక్తి ఉపసంఘం 8వ సమావేశం జరుగుతుంది.

పూనా- బెంగుళూరు రైళ్ళు రద్దు

సాంగ్లి, డిసెంబర్ 6

నిన్నటి నుండి తిరిగి ప్రకటింపబడే వరకూ పూనా - బెంగుళూర్ల మధ్య నడిచే దక్షిణ రైల్వేకుచెందిన బండ్లన్నీ మెయిల్ మినహా - రద్దు చేయబడినట్లుప్రకటింపబడింది. అవసరాన్నిబట్టి -మెయిల్ బండ్లు కూడా రద్దుకావచ్చునట.

చైనా ఆక్రమించిన భూభాగాన్ని సాధిస్తాం

అంతవరకు విశ్రమించేది లేదని రాజ్యసభలో ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6

లద్దాక్‌లో చైనా జరిపిన దురాక్రమణను నిర్మూలించడానికి, తిరిగి మన భూభాగాన్ని సాధించుకోవడానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయమైఉన్నదని ఐతే భారతదేశానికి ప్రపంచానికి నష్టకరమైనట్టి పరిణామాలు ఏర్పడకుండా ఉండేలాచర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేయబడగలదని నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

చైనాలద్దాక్ ప్రాంతంలో ఈమధ్య జరిపిన దురాక్రమణపై రాజ్యసభలో నేడు ప్రారంభమైన చర్చలో జోక్యం కల్గించుకుంటూ ప్రధాని నెహ్రూ పై విధంగా తెలిపారు. దౌత్య సంబంధమైన చర్యలే కాక ఇతరపద్ధతులు గూడా ఈ వివాద పరిష్కారానికి అనుసరింపబడుతాయని అన్ని జాగ్రత్తలు తీసుకోబడి వాయుద్ధం అనివార్యమయితే అది ప్రపంచయుద్ధంగా అణు యుద్ధంగానే మారగలదని సర్వవిధ్వంసాన్ని తీసుకొరాగలదని అన్నారు.

ప్రభుత్వం చైనా ఆక్రమించుకున్న భారత భూభాగాన్ని తిరిగి సాధించుకోవడానికి కృతనిశ్చయమై ఉన్నదని తెలుపుతూ దురాక్రమణను నిర్మూలించనిది సరిహద్దులో శాంతి ఉండజాలదన్నారు.

చైనా కొత్తగా మన భూభాగాన్ని ఏమీ ఆక్రమించుకోలేదని ప్రధాని నేడు తిరిగి చెప్పారు. కరాకురమ్ సమీపాన చాప్ నదివద్ద చైనీయులు నిర్మించిన సైనిక కేంద్రము ప్రధానమైనదని ఆవైపు రోడ్లనిర్మించి గస్తీ కేంద్రాల ఏర్పరచి తను ఆక్రమించుకున్న భూభాగాన్ని పదిలపరచుకోవడము జరుగుతున్నదని అన్నారు.

రష్యానుంచి న్యూస్‌ప్రింటు దిగుమతి

మాస్కోకు భారత ప్రతినిధి వర్గం పయనం

న్యూఢిల్లీ, డిసెం 6

రష్యా, ఫిన్‌లండు, స్కాండినేవియన్ దేశాల నుంచి దీర్ఘకాలిక ప్రాతిపదికపై న్యూసుప్రింటును దిగుమతి చేసుకొనే విషయమై సంప్రతింపులు జరిపేందుకు భారత ప్రభుత్వం పనుపున ముగ్గురు సభ్యుల ప్రతినిధి వర్గం మాస్కోకు వెళ్ళింది.

నిన్న బయలుదేరిన ఈ ప్రతినిధివర్గములో శ్రీ ఎం.ఎల్. భరద్వాజ్, ప్రిన్సిపల్ ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసర్, ప్రెస్ రిజిస్ట్రారు శ్రీ ఎ.వి. నాయర్, ఇండియాస్ ఈస్టర్న్ న్యూస్ పేపర్స్ ప్రొసైటీ అధ్యక్షులు శ్రీ జడ్.కె. జోసెఫ్ ప్రభుత్వ వ్యాపార సంస్థ జాయింట్ డివిజనల్ మేనేజర్ కలరు.

ప్రత్యేక చెల్లింపు ఏర్పాట్ల క్రింద ఈ దేశాలనుంచి న్యూసుప్రింటు దిగుమతి చేసుకునేందుకుగల అవకాశాలను ఈ ప్రతినిధివర్గం పరిశీలిస్తుంది. ఈనెల ఆఖరు వారములో ఈ ప్రతినిధివరం స్వదేశానికి తిరిగి వస్తుంది.

భారతదేశం నిరుడు 83 వేలటన్నుల న్యూస్ ప్రింటును దిగుమతి చేసుకుంది. ఇప్పుడుభారతదేశానికి సాలీనా ఇంచుమించు 1.1 లక్షల టన్నుల న్యూస్ ప్రింటు అవసరమవుతున్నది. తృతీయ పంచవర్షప్రణాళిక ఆఖరు నాటికి దేశానికి దాదాపు 1.5 లక్షల నుంచి 2 లక్షల టన్నులవరకూ న్యూస్ ప్రింటు అవసర మవుతుందని అంచనా. నేపాలిల్లులో ఇప్పుడు సాలీనా 24 వేల టన్నుల న్యూస్‌ప్రింటు ఉత్పత్తి అవుతున్నది. ఆ ఉత్పత్తిని రెట్టింపునకు పెంచాలని తలపెట్టారు. ప్రైవేటు రంగములో న్యూస్ ప్రింటు ఉత్పత్తికి ప్రభుత్వం మూడు పథకాలకు లైసెన్సులు మంజూరు చేసింది.

గోవా సమస్యపై కేంద్ర మంత్రి మండలి పరిశీలన

పార్లమెంటులో రక్షణ మంత్రి ప్రకటన చేసే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

గోవాలో పోర్చుగల్ సైనిక బలాన్ని పెంపొందిస్తూ యుద్ధ కార్యకలాపాలకు ఆయత్తమవుతుండటంవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని కేంద్రమంత్రి మండలి నేడు పరిశీలించిందని తెలుస్తున్నది. పోర్చుగల్ చర్యలు ఉద్రిక్తతల రెచ్చగొట్టుతుండటం గోవన్‌లపై హింసా చర్యల ఉద్ధృతం చేయడం గూడా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలోనికి వచ్చింది.

ప్రభుత్వం ముందు జాగ్రత్తకై తీసుకున్న వివిధ రక్షణ ఏర్పాట్లు చర్చించబడినవి. రక్షణ మంత్రి కృష్ణమీనన్ రేపు పార్లమెంటులో గోవాపై ఒక ప్రకటన చేయగలడని ఆశింపబడుతున్నది. ఐతే రక్షణ మంత్రి ప్రకటనపై ఎట్టిచర్చలేక ప్రశ్నలు వేయడం ఉండబోదు. బెల్గాం విమానాశ్రయం పౌరవిమానయానానికై ఉపయోగించడాన్ని ప్రభుత్వం ఆపివేస్తూ ప్రకటన చేసింది.

అందరికీ రోదసీ యాత్రావకాశం

లభించే రోజులు ఎక్కువ దూరంలో లేవని గగారిన్ ఆశాభావం

(స్వ. వి.) హైదరాబాద్, డిసెంబర్ 6

నేడు ప్రపంచంముందున్న ప్రధానసమస్య శాంతిని పటిష్ఠం చేయడమేనని రష్యా తన రోదసీ పరిశోధనల విజ్ఞానాన్ని మానవ సేవకే వినియోగించగలదని నేటి సాయంత్రం రష్యన్ తొలి రోదసీ యాత్రికుడు యూరీగగారిన్ పేర్కొన్నారు.

మేజర్ గగారిన్‌కు హైదరాబాద్ నగర కార్పొరేషన్ నిజాం కాలేజి మైదానంలో సన్మానపత్రాన్ని సమర్పించింది. ఆ తర్వాత ఎగ్జిబిషన్ క్లబ్‌లో ఇండోసోవియట్ సాంస్కృతికసంఘ ఆధ్వర్యంలో శ్రీ కాళేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గూడా పాల్గొన్నారు వీరు.

గగారిన్ ఇండియా- సోవియట్ స్నేహసంబంధాల ప్రస్తావిస్తూ ఈ దేశాలు సన్నిహితంగా వ్యవహరిస్తున్నందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమీప భవిష్యత్తులో ఇతర దేశాల నుండి మాత్రమే కాక భారత దేశం గూడా రోదసిలోకి మానవుల పంపే రోజులు రాగలవని అన్నారు. తెనీవాలో జరుగుతున్న నిరాయుధీకరణ సంప్రదింపుల ప్రస్తావిస్తూ తమ ప్రభుత్వం నిరాయుధీకరణకేకాక అణ్వాయుధాల నిషేధానికి గూడా కృషిచేస్తున్నదని ఇట్టి ఆయుధాలన్నింటిని సముద్రంలో పారవేయాలని అన్నారు. గగారిన్ తమ రోదసీ యాత్ర అనుభవాలు ఆహ్లాదకరమైనవని తమకన్న రష్యన్ రెండవ రోదసీ యాత్రికుడు ఘర్మన్‌తితోవ్ ఇంకా ఎక్కువకాలం రోదసిలో గడిపి వచ్చాడని సూచించారు. సైన్సు సాంకేతిక విజ్ఞానం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నందున అనతికాలంలో అందరికీ రోదసీయాత్రలు చేసేఅవకాశం రాగలదని ఆశించారు. అన్నిదేశాలూ చేయి చేయికలిపి రోదసీ రహస్యాల ఛేదించాలని కోరారు. ముఖ్యమంత్రి నిజాం కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో గగారిన్‌ను ఆహ్వానిస్తూ తమ కన్నా వయస్సులో చిన్నవారగు విద్యార్థులు యువకులకు రోదసీ యాత్రచేసే భాగ్యం లభింపవచ్చని గగారిన్ రాష్ట్ర రాజధానీ నగరానికి రావడం ఇక్కడి ప్రజలందరికీ సంతోషకారణమని వివరించారు. విదేశాల నుండి వచ్చే ప్రముఖులంతా హైదరాబాద్ రావాలని కాంక్షించారు. మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శాసనమండలి శీతాకాల సమావేశ ప్రారంభం

హైదరాబాద్, డిసెం 6

చైర్‌మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన రాష్ట్ర శాసన మండలి శీతాకాల సమావేశం నేడు ప్రారంభమయినది. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 1961-62 సప్లిమెంటరీ డిమాండ్ల ప్రతిపాదించారు. తర్వాత రేపు ఉదయం 11 గంటలకు సమావేశము వాయిదా వేయబడింది.

అమ్మకమునకు

మంచిస్థితిలో నడచుచున్న 1948 మోడల్, హంబర్ ఫుల్‌మన్ కారు అమ్మకమునకు గలదు. యజమాని విదేశమునకు పోవుచున్నాడు సంప్రదించండి: ఫోన్ నెం: 2280.

(A. A.)

ఎన్నికలపై ప్రశ్నావళి

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాదు, డిసెం 6

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం వచ్చే ఎన్నికలనుగురించిన ప్రశ్నలూ-జవాబుల కార్యక్రమాన్ని తెలుగులో ప్రతివెలలోనూ రెండవ, నాల్గవ శనివారాలలో రాత్రి 7-30 గంటలకు ప్రసారం చేస్తుంది. డిసెంబరు 23 శనివారంనుంచి యీ కార్యక్రమము ప్రారంభమవుతుంది.

15నిమిషాలపాటుప్రసారమయ్యేపద్ధతిలోకార్యక్రమంలో ఓటిం గుగురించి శ్రోతలు పంపిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్నికల ప్రధానాధికారి సమాధానాలు చెబుతారు. డిసెంబరు23వ తేదీన ప్రారంభమయ్యే యీ కార్యక్రమం 1962 జనవరి 13. 1962 జనవరి 27. 1962 ఫిబ్రవరి 10 తేదీలలో ప్రసారమవుతుంది. హైదరాబాదు-ఎ-బి, విజయవాడ మీటర్లపై యీ కార్యక్రమాన్ని వినవచ్చును.

కాంగోవిదేశాంగమంత్రి ప్యారిస్‌రాక

తాను షోంబేను కలిసేదిలేదని ప్రకటన

ప్యారిస్, డిసెం 6

కేంద్ర కాంగో విదేశాంగ మంత్రి జస్టిన్ బొంబాకో నిన్న బ్రస్సెల్స్ మీదుగాప్యారిస్ చేరాడు. తానుకటాంగా అధ్యక్షుడు మోసే షోంబేను కలువడానికి రాలేదని కూడా విలేఖరుల ప్రశ్నలకాతడు జవాబిచ్చాడు. నేడిక్కడ ప్రారంభమయ్యే కామన్ మార్కెట్ దేశాలుఅనుబంధ విదేశాల సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చినట్లు బొంబాకో తెలిపాడు.

షోంబేప్రభుత్వాన్నిగురించికాంగో ప్రభుత్వ ఉద్దేశాలు సువిదితమేనని ఏ సమాలోచనలైనా లియోపాల్డువిల్ లోజరుగ వలసిన దేనని పైగా విదేశాంగమంత్రి హోదాలోతాను షోంబేనుకలిసే అధికారంలేదనీ బొంబాకో అన్నాడు. ఏమైనాకలిస్తే హోంమంత్రి అతనిని కలవాలన్నాడు.

రాజ్యాంగపు 11 వ సవరణ బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 6

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఎన్నికలకు సంబంధించినవిషయాలకు చెందిన రాజ్యాంగపు 11 వ సవరణ బిల్లును నిన్న లోకసభ ఆమోదించింది.

ఈబిల్లుకు అనుకూలముగా 289 మంది వ్యతిరేకంగా 36 గురుసభ్యులు ఓటువేశారు. ఈసందర్భంలో 2 గంటలపాటు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులలో చాలామంది బిల్లును విమర్శించారు. దీనిపై ప్రధాన విమర్శ ప్రతిపక్ష వర్గంనుంచి వచ్చింది. వారు తమ ప్రసంగాలలో ఈ సవరణను ఉపసంహరించుకోవలసిందని సూచిస్తూ తేలిక దృష్టితో రాజ్యాంగాన్ని ప్రభుత్వము యెప్పటికప్పుడు సవరిస్తున్నదన్నారు.

కాంగ్రెసు పక్షానికి చెందినసభ్యుడు శ్రీ హేంరాజ్ యీబిల్లును నిర్వీర్యచర్యగా వర్ణించారు. రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయములో ప్రజలకు యిచ్చిన రాజ్యాంగపు హక్కులు దీనిద్వారా ప్రభుత్వము వాపస్ తీసుకొనడానికుపక్రమించినట్లు తాను భావిస్తున్నామన్నారు.

ఎక్కువమందికి ఉద్యోగాలు

ఉద్యోగ సాధక కార్యాలయాలు చేస్తున్న కృషి

న్యూఢిల్లీ, డిసెం 5

దేశంలోని 317 ఉద్యోగ సాధక కార్యాలయాలు 1961 జూన్‌తో అఖరయిన సంవత్సర పాదంలో 108757 మంది అభ్యర్థులకు ఉద్యోగాలుచూపించాయి. ఈసంవత్సరం మొదటి పాదములో ఈ కార్యాలయాల ద్వారా 88 800 మందికి ఉద్యోగాలు లభించాయి.

ఈ కార్యాలయాల సేవను ఉపయోగించుకున్న యజమానుల సెలవరి నగటుసంఖ్య 9405 నుంచి 10694 కు పెరిగింది. యజమానులు ఈ కార్యాలయాలకు తెలియజేసిన ఖాళీల సంఖ్య 151781 నుంచి 218972 కు పెరిగింది.

1961 జూన్ 30వ తేదీన ఈకార్యాలయాలలో తమపేర్లు నమోను చేసుకున్నఉద్యోగార్థులురాదాపు 1755601 మంది.

స్టెనోగ్రాఫర్‌లూ, వేగంగా టైపు చేయగల టైపిస్టులూ,మంత్రసానులూ నర్సులూ— వీరికి ఇంకా కొరతగానే ఉందనీ, గుమస్తా ఉద్యోగార్థులూ నైపుణ్యంలేని కార్మికులసంఖ్య ఎక్కువగా ఉందనీ ఉద్యోగసాధక కార్యాలయాల నివేదికనుబట్టి తెలుస్తున్నది.

ప్లవ సం॥ కార్తిక బ॥ చతుర్దశి ఉ8-41 అమావాస్య తె 5-22 ఆనూ రా7-30 రా వ 12-53 మొ: 2-25 వరకు (శాలివాహన శకము: 16-9-1883) 7-12-1961 గురువారము

> "ఏవిధమున దుర్దశలకు భూవర ధైర్యంబ మందు భూరి ధృతి మెయిం జేవ గలుగు దృఢనిశ్చయ భావము నెవ్వగలఁ దొట్టు వడ దెబ్బంగిన్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

7 డిసెంబర్ 1961

గురువారము

క్షామ నివారణ చర్యలు

—(o)—

రాష్ట్ర శాసనసభలో మాట్లాడుచు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ఆంధ్రప్రదేశ్, మైసూర్, మహారాష్ట్రముల యందు క్షామ నిరోధక చర్యల కొరకు కేంద్రప్రభుత్వము ఒక బృహత్తర ప్రణాళికను రూపొందించినదని తెలిపినారు. ఈ ప్రణాళిక క్రింద మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని సగము భాగము అనగా ఒకకోటి నలభై తొమ్మిది లక్షల ప్రజలు నివసించుచున్న క్షామ పీడిత ప్రాంతమునకు యీ శాశ్వత కరువు నివారక పథకము వలన లాభము కలుగగలదని చెప్పవచ్చును. మన రాష్ట్రములోని యీ సగము భాగములోను కరువు కాటకాలచే సంవత్సరాల తరబడి బాధపడుచున్న రాయలసీమ ప్రాంతము చేరియున్నది. కేంద్ర ప్రభుత్వము రూపొందించిన శాశ్వత క్షామ నిరోధక పథకమును ఆధారముగ చేసుకొని విస్తృతమైన మరియొక పథకమును రాష్ట్ర ప్రభుత్వము సిద్ధపరచగలదని ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించి యున్నారు. అనేక సంవత్సరాలనుండి తీవ్రమైన కరువు కాటకాలచే పలు కష్టములకు పాలైన రాయలసీమ ప్రజలకు యీ క్షామ నిరోధక పథకముల వలన శాశ్వతమైన ప్రయోజనము కలుగగలదని అశించవచ్చును.

ప్రతి సంవత్సరము రాయలసీమలో కరువు కాటకాలు తాండవించుచునే యున్నవి. కొద్దిరోజుల క్రిందటను రాయలసీమనుండి కరువు వార్తలు వినవచ్చినవి. గడచిన యేబది సంవత్సరాలలో రాయలసీమ ప్రాంతమునందు నూరుకోట్ల రూపాయలు క్షామ నివారణ చర్యల క్రింద వెచ్చింపబడినవని శ్రీసంజీవయ్యగారు తెలిపినారు. కీర్తిశేషులు గోపాలస్వామి అయ్యంగారు వంటి వారు క్షామ పీడిత ప్రాంతాలలో తీసుకొనవలసిన చర్యలను గురించి ఉపయోగకరమైన నివేదికలను సమర్పించి యున్నారు. ఈ నివేదికలను, గడచిన యేబది సంవత్సరాల అనుభవాలను దృష్టియందుంచుకొని సమర్థవంతమైన పద్ధతిలో యికముందు క్షామ నివారక చర్యలను గైకొన గలరని విశ్వసించవచ్చును. కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాల పథకముల ప్రకారముక్షామపీడితప్రాంతాలయందు బావులు, చెరువులు మొదలయిన నీటివనరులద్వారా వ్యవసాయమునకు నీటి వసతిని కల్పించుటకు ప్రయత్నములు జరుగగలవు. అంతేకాకుండా వ్యవసాయములో పనిచేయుచున్న వారికి యితర విధములైన ఉపాధులుకూడ కల్పించబడగలవు; అనగా చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు యీ ప్రాంతములయందు విస్తృతముగా స్థాపించబడగలవు. క్షామ ప్రాంతములయందు పనిచేయుచున్న కూలివారికి ఒకరూపాయి కంటె తక్కువ యీయకూడదనికూడ ప్రభుత్వము నిర్ణయించుట అభినందనీయము. కేంద్ర రాష్ట్రప్రభుత్వములచే రూపొందింపబడుచున్న యీ బృహత్తర పథకములు శాశ్వతముగ మన రాష్ట్రములోని కరువుప్రాంతాల నుండి క్షామమును తరిమివేయగలవని ఆశించుచున్నాము.

—...

ప్రభుత్వ సెలవు దినములు

ఇటీవల 1962 వ సంవత్సరము కొరకు మన రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన సెలవు దినములు రాష్ట్రములోని చాలా మందికి అసంతృప్తిని కలిగించినదని తెలియుచున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించిన సెలవు దినములను గురించి వివిధ పత్రికలలో విమర్శలు కూడ చేయబడుచున్నవి. కొంతవరకు యీ విమర్శలు సమంజసముగానే కనుపించుచున్నవి. ప్రభుత్వమువారు ప్రకటించిన సెలవు దినములలో వినాయకచవితి, శ్రీకృష్ణ జయంతి, మహాశివరాత్రి, ముక్కోటి ఏకాదశి మొదలయినవి చేర్చబడలేదు. వినాయక చవితి, శ్రీకృష్ణ జయంతి, మహాశివరాత్రి మొదలయినవి హిందువులందరికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగిన పర్వదినములు. వీనిలో కొన్ని అఖిలభారత స్థాయిలో పవిత్రమైన పండుగ దినములుగ పాటింపబడుచున్నవి. తెలుగు నాట యీ పండుగలకు గల ప్రాముఖ్యము అందరికి తెలిసినదే. అందువలన ప్రభుత్వము ప్రకటించిన సెలవు దినములలో యీ పండుగలు చేరియుండకపోవుట విచారకరమైన విషయము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పునరాలోచించి వినాయకచవితి, కృష్ణాష్టమి, మహాశివరాత్రి, ముక్కోటిఏకాదశి మొదలయిన వానిని సెలవు దినములుగ నిర్ణయించగలదని ఆశించుచున్నాము.

ఇద్దరు పోర్చుగీసు పోలీసుల మృతి

బొంబాయి, డిసెం 6

గతరాత్రి గోవా రహస్య కార్యకర్తలకు పోర్చుగీసు సరిహద్దు పోలీసులకు మధ్య సశస్త్రాగారి అడవుల్లో ఘర్షణ జరిగి ఇద్దరు పోర్చుగీసు పోలీసులు చనిపోయినట్లు గోవా రాజకీయ సమ్మేళనం కార్యదర్శి జార్జి వాజ్‌కు సమాచారం అందింది

గోవా ప్రజలు నానాటికి ఉద్రిక్తులవుతున్నారనీ పోర్చుగీసు వారికీ స్థానికులకు మధ్య సత్సంబంధాలేమీ లేవనీ కూడా తెలుపబడింది. పోర్చుగీసు సేనలు కనిపిస్తేచాలు ప్రజలు నిరసనగా తలుపులు మూసుకొని లోనికి పోతున్నారట.

ఒక ప్రాంతంలో పోర్చుగీసు సైనికశకటాలుపోతుంటే పిల్లలెవరో రాళ్ళు వేశారు. వెంటనే సైనికులు దిగివచ్చి రోడ్డుమీదపోతున్న వారిని కొట్టారట.

—...

నవగ్రహ ప్రతిష్ఠ సహాయార్థం 15 వ తేదీ శుక్రవారం రాత్రి ఇబ్రహింపట్నంలో శ్రీ జైహింద్ నాట్యమండలి సికింద్రాబాదు వారిచే పాండవ ఉద్యోగ విజయములు అను నాటకం మరియు 23వ తేదీ రావిరాల వారిచే గయోపాఖ్యాన నాటకము ప్రదర్శింపబడును.

సమితి సర్వాధికారం బ్రిగేడియర్ రాజవశం

ఎలిజబెత్‌విల్‌లో జరిగిన యుద్ధంలో 30 మంది కటాంగా సైనికులు, ఒక సమితి సేనాని హతం

న్యూయార్క్, డిసెం 6

కటాంగాలోని సమితి సివిలియన్ అధికారులు జార్జిఖవాన్ స్మిత్, బ్రిగ్ అర్ క్వార్ట్ల నుండి అన్ని అధికారాలనూ స్వీకరించి పరిస్థితిని అధీనం చేసుకోవలసిందిగా బ్రిగేడియర్ శె. ఎ. ఎస్. రాజాకు ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి యుథాంట్ ఆదేశించాడు.

నిన్న జరిగిన యుద్ధంలో ఒక భారతీయ కెప్టెన్ చనిపోయాడనీ ఒక లెఫ్టినెంట్, మరో సైనికాధికారి గాయపడ్డారనీ నేడు ప్రకటించబడింది. చనిపోయిన కెప్టెన్ పేరు పలేరా.

నిన్నటి యుద్ధంలో 28 మంది కటాంగా సైనికులు ఇద్దరుతెల్లకిరాయి సైనికులు చనిపోయారనీ ఐక్యరాజ్య సమితి తరఫున ఒక సైనికాధికారి చనిపోయాడనీ మరో నలుగురు సైనికులు గాయపడ్డారనీ సమితి వర్గాలు ప్రకటించాయి.

ఎలిజబెత్‌విల్‌లో ఐక్యరాజ్య సమితికి ఎట్టి ఆటంకాలు లేకుండా చేయడానికై అన్ని చర్యలూ తీసుకోడానికి యుథాంట్ తన ప్రతినిధికి అధికారాలిచ్చాడు. ఎలిజబెత్‌విల్‌కు లియోపాల్డువిల్ నుండి సమితి సేనలు ఆదనముగా పంపబడుతున్నాయనీ సమితిపై ఏకటాంగా విమానమురర్య తీసుకోదలిచినాదాన్ని కూల్చివేయాలని ఆదేశించబడిందనీ కూడా తెలుస్తున్నది.

కాంగోలోని ఐరిష్ దళాల అధిపతి జనరల్ సీన్ మెకోన్ తనను డిసెంబరు 31 లోగా రిటైర్ చేయాల్సిందని డబ్లిన్‌లో ఒక ప్రకటన చేశాడు.

.....

సైనిక దళాల పతాక దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 6

డిసెంబరు 7 వ తేదీన భారతదేశం అంతటా విదేశాలలోని భారతప్రభుత్వ కార్యాలయాలలోనూ సైనిక దళాల పతాక దినోత్సవం జరుగుతుంది.

ఈఉత్సవం సందర్భంగా విరాళాలు సేకరిస్తారు. విరాళాలు ఇచ్చినవారికి లాంఛనంగా కారుకు తగిలించే చిన్న జండాలు, చొక్కాకు పెట్టుకునే బెండాలు ఇస్తారు. మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబాల పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి మునపటి కంటె ఎక్కువగా విరాళాలు సేకరించడానికి నిర్ణయించారు. ఈపతాక దినోత్సవం సందర్భంగా నిధులు సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రదేశాల్లో ప్రత్యేకప్రదర్శనలు క్రీడలు, సంగీత కచేరీలు, నాటకాలు మొదలైనవి నిర్వహించి వాటిమూలముగా విరాళాలు సేకరిస్తాయి.

వేద పండిత సత్కారం

విజయవాడ, డిసెం 6

రాబోవు అష్టగ్రహ కూటమివలన సంభవించు మహోపద్రవముల నివారణకు, దేశములో అనేక స్థలములలో సర్వలోక కళ్యాణమునకుగాను, మహాపండితులచే చతుర్వేద పారాయణము, వేదస్వస్తి, వేదార్థ ప్రవచనములు, జపములు జరుగుచున్నవి. తెనాలి తాలూకా కొల్లూరు గ్రామశాపురస్తులు వేదపారాయణము నిమిత్తము దేశములోని మహాపండితులను ఆహ్వానించి, వేదపారాయణము జరిపించి వారిని ఘనముగా సత్కరించినారు. కొల్లూరుగ్రామమునకు విచ్చేసినటువంటి మహాపండితులందరిని విజయవాడకు ఆహ్వానించి పాతశివాలయమునందు వేదపారాయణము 8 రోజులు జరిపించి వారిని సత్కరించినారు. శ్రీ శాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠిపండితుడందరినీ వారిస్వగృహమునకు ఆహ్వానించివారలనుసత్కరించిరి.

—

ఆరాధనా స్థలాలలో రాజకీయ కార్యకలాపాలు

నిరోధానికి కొత్త శాసనం

అవసరంలేదని హోం మంత్రి

న్యూఢిల్లీ, డిసెం 6

ఆరాధనా స్థలాలలో రాజకీయ కార్యకలాపాలు కొనసాగడాన్ని నిరోధించడానికి ప్రభుత్వం విస్తృతాధికారాలు తీసుకోవాలనీ, తగు శాసనాన్ని చేయవలెననీ చేయబడినసూచనను కేంద్ర హోంమంత్రి లాల్ బహాదుర్ శాస్త్రి నిరాకరించారు.

ఇందుకై క్రొత్తశాసనం ఏదీ అవసరములేదనీ, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆరాధన స్థలాలలో రాజకీయ కార్యకలాపాల నిరోధానికి తగు అధికారాలున్నాయనీ శ్రీ శాస్త్రి హేమ్‌రాజ్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

సాయుధదళాల వార్తలు

సైనికశాఖ పెన్షనుదార్లు

న్యూఢిల్లీ, డిసెం 6

సైనికశాఖ ఉద్యోగాలనుంచి రిటైరైన వారికి (1958 కు పూర్వం) రిటైరైన వారందరికీ పెన్షను మొత్తం హెచ్చింపు సౌకర్యం అమలుజరిగినదా అని పలు ప్రశ్నలు వచ్చాయి. చిన్న మొత్తాల పెన్షను వచ్చే సాయుధ దళాల రిటైరు ఉద్యోగులకు హెచ్చు పెన్షను రేట్లు మంజూరుచేస్తూ 1960 డిసెంబరు 31 వ తేదీన ఉత్తర్వులు జారీచేశారు. అయితే 1958 ఏప్రిల్ 1టవ తేదీనుంచి ఇవ్వవలసిన హెచ్చు రేట్ల ప్రకారం లెక్కలు తయారుచేసి బకాయి సొమ్ము యివ్వడానికి అవసరము జరగక తప్పదని 1961 ఫిబ్రవరిలో ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియ చేశారు. 1961 అక్టోబరు 31 వరకూ 1,18,660 సందర్భాల విషయంలో అలహాబాదులోని రక్షణశాఖ కంట్రోలరు (పెన్షన్సు) ఉత్తర్వులు జారీ చేశారు. ఆ కార్యాలయానికి 1961 జూలై వరకూ అందిన సమాచారాన్నిబట్టి 87,000 మంది పెన్షనర్లకుమొత్తం 69,87,000రూపాయలుచెల్లించినట్లు తెలిసింది.ఆతర్వాత కూడా పెన్షను రేట్లపెరుగుదలరీత్యా హెచ్చుమొత్తాలుచెల్లించివుంటారు.

సైనిక ఇంజినీర్సు దళం

సైనికశాఖ తాలూకు ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజినీర్సు దళం యిటీవలె 18వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది. ఆ సందర్భంలో సైనిక కవాతులు, క్రీడలు, సాంఘిక సమావేశాలు, వినోద కార్యక్రమాలు జరిగాయి. ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలో 1949 లో ఈ దళం నెలకొల్పబడింది. ఆ దళం అతి సున్నితమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. ఆ దళం యొక్క విజయం వారి శక్తిసామర్థ్యాలు, నైపుణ్యం, సచ్ఛీలాలపై ఆధారపడి వున్నదని ఆ సందర్భంలో పలువురు పంపినసందేశాలలో పేర్కొన్నారు. ఈ దళానికి జన్మస్థలమనదగిన సికింద్రాబాదులో ఈ వార్షికోత్సవాలు అత్యుత్సాహంతో జరిగాయి.

అణు యుద్ధ ప్రమాదాలు

అణ్వస్త్రాల తోయుద్ధం, దానివల్ల కలిగే ప్రమాదాలను గురించి ఎక్కువ ప్రచారం జరుగుతున్నప్పుడు యిటీవల న్యూఢిల్లీలో నెలకొల్పిన అణ్వస్త్ర ప్రమాద నిరోధక వైద్యశాస్త్రం, అనుబంధ వైద్యశాస్త్రాల సంస్థట్ల అవసరత ఎక్కువ కావడం సహజం. దేశంలోని రెండు అణుశక్తి కేంద్రాలకూ ఎంతో దూరానగల న్యూఢిల్లీలో ఈ సంస్థను నెలకొల్పవలసి వచ్చినదా అని కొందరు పార్లమెంటు సభ్యులు ఆశ్చర్యపడ్డారు. థైరాయిడ్ గ్రంథి లోపాలను గురించిన పరిశోధనలు ఐసొటోపులతో జరపవలసివున్నందున ఆ ప్రాంతంలో అరకం వ్యాధులు ఎక్కువగా వున్నందున అక్కడ నెలకొల్పడం జరిగింది అంతేగాక అనేక యితర సౌకర్యాలు అక్కడ పుష్కలముగా వుండడం మరొక కారణం.

క్రీడలకు పనికి వచ్చే ఆయుధాల ఎగుమతి

కాంగోలోని అడోలా ప్రభుత్వం ఆయుధ సహాయంకోసం చేసిన అభ్యర్థనను భారత ప్రభుత్వం తిరస్కరించిన దన్న యిటీవల వార్తదృష్ట్యా ఆయుధాల ఎగుమతి విషయాన్ని కొంత అనక్తితో పరిశీలించాలి

విదేశ మారక ద్రవ్య సముపార్జనకోసం క్రీడలకు పనికివచ్చే ఆయుధాలను, మందుసామగ్రిని ఎగుమతి చేయడానికి ఒక పథకం పరిశీలనలో వున్నదని ఉపరక్షణ మంత్రి యిటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను బట్టి తెలుస్తున్నది. విదేశ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం, సముపార్జించడానికి సాయుధ దళాల కృషిలో ఈ పథకం భాగం కాబట్టి యిందు నిమిత్తం తీవ్రతరకృషి ప్రారంభంకాగలదు. ఇప్పటి వరకూ దిగుమతిచేసుకునే పరికరాలను ఆయుధాలను, రక్షణశాఖ స్టోర్సునూ దేశంలో ఉత్పత్తి చేయడం, స్థానికముగా లభ్యమయ్యే సరుకులనుబట్టి రక్షణశాఖ స్టోర్సుకు కొత్త నమూనాలను తయారు చేయడం, పౌర వినియోగం కోసం సరుకులను తయారు చేయడం, క్రీడలకు పనికివచ్చే ఆయుధాలను, మందుగుండు సామగ్రిని నేరుగా ఎగుమతి చేయడం మొదలైన చర్యలు తీసుకుంటారు. ...—

పంచాయతీ అధ్యక్షునితొలగింపు

హైదరాబాదు, డిసెం 6

కృష్ణాజిల్లా,విజయవాడ తాలూకాలోని వేల్పూరుపంచాయతీఅధ్యక్షులు శ్రీ కొనిశెట్టి వెంకటరత్నంను డిశంబరు 7వ తేదీ నుంచి తొలగించటానికి పంచాయతీ రాజ్య కమీషనరు ఆదేశించారు.

పాకిస్తాన్‌కుమార్చబడు బెరూబరి ప్రాంతంవారు

భారతదేశానికి రాదలచిన పునరావాసం కల్పించబడునని ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

బెరూబరి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు మార్చిన తర్వాత భారతదేశానికిరాదలచిన వారికి తప్పక పునరావాసము కల్పించబడుతుందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

అంతకుముందు శ్రీమతి లక్ష్మీ మీనన్ మాట్లాడుచు బెరూబరి ప్రాంతానికి చెందిన ఉత్తరభాగము భారతదేశములోనే ఉండాలని మిగతా సగము దక్షిణ భాగము పాకిస్తాన్‌కు చెందాలని అంగీకారము కుదిరిందని వెల్లడించింది. పాకిస్తాన్‌కు మార్చబడు ప్రాంత వైశాల్యం దాదాపు 4మైళ్ళు ఉంటుంది. క్షేత్ర సర్వేజరిగిన తర్వాత బదిలీ చేయబడు ప్రాంతమెంతో ఖచ్చితముగా తేలుతుందని ఆమె చెప్పింది. ఈ విషయమై గతమానము 29, 30 తేదీలలో రెండు దేశాల సర్వే అధికారులు సమావేశమయ్యారని,సమావేశ వివరాలింకా రాలేదని ఆమెతెలిపింది.

"బెరూబరిలో నివసించువారు మొత్తము 12వేలు,పాకిస్తాన్‌కు దక్షిణ ప్రాంతాన్ని మార్చుటవల్ల 5వేలమంది పాకిస్తాన్‌లోకి వెళ్తారు" అని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రధాని చెప్పారు.

—

బొక్కైన కుంపటికిబదులు కొత్తసాధకం

అమెరికన్ ప్రదర్శనశాలలో ఒక ఆకర్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

భారతీయ పరిశ్రమల ప్రదర్శనలోని అమెరికన్ శాలలో మీటు మెటల్ పాపునకుచెందినజాన్ బ్రెనన్‌కు తట్టిన ఆలోచన ప్రయోజనకరమైన పరికరం తయారు చేయటానికి ఉపయోగపడింది. చౌకగానూ, ఎక్కువ మన్నికతోనూ పనిచేసే కుంపటిని ఆయన తయారు చేశాడు.

అమెరికా కార్మిక శాఖలో బ్యూరో ఆఫ్ అప్రెంటిస్‌షిప్‌కుచెందిన బ్రెనన్ మీట్ మెటల్(లోహపురేకుల) ప్రదర్శనములో యంత్రాలనూ, పనిముట్లనూ ఏర్పాటుచేస్తూ ఢిల్లీలో చాలావారాలు గడుపుతూ ఒకరోజున ఢిల్లీ మార్కెట్లు చూసుకుంటూ కాలినడకను షికారు వెళ్ళాడు. బొక్కెనలను బొగ్గు కుంపట్లగా ఉపయోగించటము చూచాడు.ఆకుంపటిని అభివృద్ధి చేయటము విలువుతుందని గ్రహించాడు. దానికి తగిన పనిముట్లు అన్నీ ఆయన పాపులో ఉన్నవనికూడా తెలుసుకున్నాడు.

బొక్కెన కుంపటిలో బూడిద ఎక్కువపడి, వంటిల్లంతా పాడవుతుంది. అగ్ని ప్రమాదము తటస్థించే అవకాశముకూడా ఉంది.

"అందుచేత బూడిదను తీసి పారేసేందుకు కొత్తకుంపటికి ఒక చిల్లుల పళ్ళాన్ని అమర్చాడు. ఒకే బర్నరు కంటె రెండు బర్నర్లు ఉంటే త్వరగా వంట అవుతుందని ఆలోచించాడు. బొగ్గు సమానముగా మండేటందుకు తగిన కంతలుకూడా పెట్టాడు.

అమెరికన్ ప్రదర్శనశాలను సందర్శిస్తున్న ప్రజలందరూ ఆ కుంపటిని చూసి, నిమిషాలలో తయారుచేసే ఆ యంత్రాలను మెచ్చుకుంటున్నారు.

...—

పోర్చుగీసు సైనికులచే నలుగురి వధ

బొంబాయి, డిసెం 6

సావంతవాడి సరిహద్దులో ఉంచబడిన పోర్చుగీసు సైనికులు రహస్య కార్యకర్తలనితలచి నల్గురిని చంపివేశారని గోవన్ రాజకీయ సదస్సు కార్యదర్శి జార్జివాజ్ తెలుపుతున్నాడు. గోవాలో పోర్చుగీసుదమననీతి పెరుగుతున్నదని రాజకీయ కార్యకర్తల అపీలు నిర్బంధాలు పెరిగి పోతున్నాయని ఈతను సూచిస్తున్నాడు.

—

పాత నేరస్తుడు ఇబ్రాహిం బిన్ అబ్దుల్లా అరెస్టు

హైదరాబాద్, డిసెం 6

గత రెండు మాసాలుగా మొగల్‌పురా, లైన్‌బజార్ మరిఇతరప్రాంతాలలో జరుగుచున్న దొంగతనాలలో సంబంధమున్న 28 సంవత్సరాల పాతనేరీ ఇబ్రాహిం బిన్ అబ్దుల్లాను స్థానిక నేరశాఖవారు అరెస్టు చేశారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి దర్యాప్తు జరిపి సుమారు వెయ్యి రూపాయల విలువగల వెండినగలను బట్టలను జప్తుచేసుకున్నారు. రెండవస్థానిక మేజస్ట్రేటు శ్రీ జగన్నాథ రావు ఇబ్రాహింపై మొత్తం ఆరు కేసులు విచారణజరిపి ఒకనెల జైలుశిక్ష విధించారు. అతనిపైగలమరో రెండు కేసులు 8 వ నగర మేజస్ట్రేటు శ్రీమతిదయాదేవి వద్ద విచారణలో ఉన్నాయి.

గోవాలో 10 వేల పోర్చుగీసు సేన

భారత గ్రామాలవైపు శతఘ్నులు సిద్ధం, రాత్రిళ్లు సెర్చిలైట్ల ప్రయోగం

బెల్గాం, డిసెం 6

గోవాసరిహద్దు గ్రామాలలోవిధించబడిన కర్ఫ్యూ నిబంధనల్ని ఉల్లంఘించే ఏ వ్యక్తినైనా కాల్చివేయబలిందిగా పోర్చుగీసు అధికారులు తమ సైనికులకు ఉత్తర్వులిచ్చినట్లు గోవా రాజకీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

గోవా సరిహద్దుల్లో పోర్చుగీసు సైనికుల్ని చేర్చి యుద్ధ ప్రయత్నాలు సాగించబడుతున్నందున భారత దేశ గ్రామాలలో చాలా అలజడి పెరుగుతున్నదని కూడా వార్తలు చేరుతున్నాయి. పోర్చుగీసు సైనికులలోనిండి ఉన్న నౌకలు సముద్ర తీరాలలో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. రాత్రిళ్ళు భారతీయ గ్రామాల మీద సెర్చిలైట్లు వేయబడుతున్నాయనీ గుర్రాల మీద పోర్చుగీసు సైనికులు వచ్చి తిరిగిచూసి పోతున్నారనికూడా వెల్లడించబడుతున్నది.

భారత రిజర్వు పోలీసు దళాలు కూడాసరిహద్దుల్లోకి చేర్చబడుతున్నాయని కూడా గ్రామస్థులు తెలుపుతున్నారు.

డామన్‌లోనిలిచిన పోర్చుగీసుసైనికులు మోరై అనుచోట మోహరించి భారత గ్రామాలగు వతర్, జాగ్‌వాడా, ఛాలావ్, బవిశా మున్నగు గ్రామాల వంకకు శతఘ్నుల్ని సిద్ధం చేసి ఉంచారట. ఖెన్‌సోల్ అను మరో గ్రామంలో 125 మంది పోర్చుగీసు సైనికులు శిబిరం వేసుకొని ఉన్నారు. ప్రస్తుతం డామన్ తీరంలో అరేబియా సముద్రమందు మూడు పోర్చుగీసు నౌకలు గస్తీ తిరుగుతున్నాయి.

జాంబెజీ అను నౌకలో దాదాపు 4 వేల మంది పోర్చుగీసు సైనికులు మొజాంబిఅను పోర్చుగీసు కాలనీనుండి మొన్న వాస్కో అనుచోట దిగారు. వీరిలో 75 శాతం ఆఫ్రికా సైనికులట. మిగిలినవారు పోర్చుగీసువారట.

ఇప్పుడు మొత్తం గోవాలో ఉన్న పోర్చుగీసు సైన్యం 10 వేలవరకూ ఉంటుందని అంచనా వేశారు.

గోవా గవర్నర్ జనరల్ డిసెంబర్ 8 న లిస్బన్ వెళ్ళాడు. తిరిగి వచ్చేప్పుడు భారతదేశం దుష్ప్రచారం చేస్తున్న దేగాని గోవా ప్రజలు సౌఖ్యంగానే ఉన్నారని ప్రచారం చేయించుకోడానికై విదేశీ పత్రికావిలేఖరులను గోవా పర్యటనకు తెస్తాడట.

...—

గోవాలో పోర్చుగీస్‌చే అమెరికన్ ఆయుధాలు

ఉపయోగింపబడవని

రాయబారిగా గాల్‌బ్రేత్ హామీ

జయపూర్, డిసెం 6

భారత దేశంలో అమెరికా రాయబారి జాన్‌కెనెత్ గాల్‌బ్రేత్ యీ మధ్య ఇక్కడ పత్రికలవారితో జరిపిన ఇష్టాగోష్ఠిలో బాధ్యతతోకూడిన తనికీ పద్ధతిలో అణ్వాయుధ పరీక్షల నిషేధానికి ఒప్పందం జరగాలనే అమెరికా విధానాన్ని పునరుద్ఘాటించారు. సోవియట్ యూనియన్ పరీక్షలకు సిద్ధమవుతుండగా తనికీలేఖ మారిటోరియమ్‌ని ఉపయోగించటం జరిగిందన్నారు. జెనీవాలో సమాలోచనలు జరుగుతుండగానే రష్యా పరీక్షలను పునః ప్రారంభించింది. అందువల్ల తనికీలేని మారటోరియం వల్ల అమెరికా సముఖంగాలేదుఅన్నారురాయబారి.

గోవాను గురించిఅడిగిన ఒకప్రశ్నకు శ్రీ గాల్‌బ్రేత్, అమెరికా ప్రతిపోటా స్వయం నిర్ణయాధికారాన్ని, శాంతియుత పద్ధతులతో దాన్నిసాధించటాన్ని బలపరుస్తుంది. ఈ వైఖరిని అమెరికా సంచార రాయబారి ఎవెరిల్ హారిమన్ సమితిలో అమెరికా రాయబారి స్టీవెన్సన్ ధ్రువపరిచారని చెప్పారాయన.

గోవాలో ఉపయోగించటానికి పోర్చుగల్‌కి అమెరికా ఆయుధాలేమీ సరఫరా చేయటం లేదని గాల్‌బ్రేత్ స్పష్టం చేశారు. పోర్చుగల్ అంగోలాలో అమెరికన్ ఆ

ఇల్లు అమ్మకం

సికింద్రాబాద్ మారేడపల్లి లోని "శాక్షభవన్" ఇంటి నెం. 258 అమ్మకమునకు సిద్ధంగా నున్నది. కొనదలచినవారు ఇంటిని ఉదయపు వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

అట్టి వారు తమ దరఖాస్తును బాక్స్ నెం. 450, C/o గోలకొండ పత్రికకు అందజేయవలెను.



రు. 6 కే

రిస్టువాచి! 15 జ్యూయల్సు రిస్టు వాచీలు 5 సం॥ పూచీ గలవి— చెయిన్ పద్ధతిన రు. 8/-లకే వస్తుంది. పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers, (G. P.) Faridabad, (Punjab.)

ఉచితముగా పరీక్షించుటకు మీ రేడియోలను తీసుకొనిరండి

జలీల్ & కంపెని

(చౌక ధరల దుకాణం)

రేడియోలు & గడియారముల డీలర్లు:

అబిడ్‌రోడ్, హైదరాబాద్

నగరవార్తలు

వర్తకులకు జరిమానాలు

హైదరాబాదు దుకాణములు, వ్యాపారసంస్థల చట్టాన్ని ఉల్లంఘించిన నేరానికి, హైదరాబాదులోని ఈక్రింది దుకాణదారులకు పేర్లకెదురుగా ఇచ్చిన మొత్తాల మేరకు హైదరాబాదు పారిశ్రామిక న్యాయస్థానం అధ్యక్షులు, జరిమానాలు వేశారు.

జగన్నాథ గోకుల్‌చంద్, శ్రీరంపేశ్వర్ పండ్ల దుకాణం, మొజంజాహి మార్కెటు రు. 20-00, శ్రీమహబూబు అలీ, న్యూయిండియా, మెకానికల్ వర్క్సు, మొజంజాహి మార్కెటు రు. 5-00; శ్రీపరశురాం, ప్రసాద్ జనరల్ స్టోర్ నిజాంషాహి రోడ్డు రు. 10-00, శ్రీమహ్మదు హసన్, ప్యారాడైజు లేడీయోదుకాణం మాలకుంట రోడ్డు రు. 5-00, శ్రీమహ్మద్ అష్రాఫ్, మహ్మదు అష్రాపు కిరాణమర్చంటు, ఉస్మాన్‌గంజ్ రు 5-00, శ్రీమహ్మదుహుస్సేన్ పేవరుమర్చంటు చార్మినార్ రు.7-00 శ్రీహన్మంతురావు కంసాలి, గుల్జార్ హౌస్ రు. 7-00, శ్రీమహ్మదుజహాంగీర్, ఉర్ఫ్ మహ్మదు పెరిల్సు పాపు యజమాని లాడ్‌బజారు రు 3-00 శ్రీ కైజర్ ఖాన్, నూనెవర్తకుడు పాహాగంజ్ రు. 5-00, శ్రీమహ్మదు మహమూదు పకీలు స్టోర్సు, కలికారం రు. 5-00, శ్రీహీరాచంద్, హస్తిమల్, గాంధీగాజుల దుకాణం నారాయణగూడెం రు. 7-00. శ్రీ యం. బాలయ్య, అశోక మిఠాయిదుకాణం నారాయణగూడెం రు. 7-00, శ్రీ పి. వీరయ్య, మురళీభవన్, హిమాయత్‌నగర్ రు. 15-00. శ్రీమల్లేశం, మల్లేశం కిరాణ దుకాణం రు. 5-00

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శుక్రవారం డిసెంబరు 8

415.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ. 7-00 తె.వా., 7-15 గాంధీమార్గము, 7-30 కె.ఆర్. ప్రేమ, కె.ఆర్. గోదామణి, 8-00 ఆం॥వా., 8-15 హిం॥వా., 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమికపాఠశాలలకు (ఉర్ దూ). 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 శ్రీలకు (హిందీ), 1-30 గులాంమహ్మద్ ఖాన్: సారంగి. 1-50 తె-వా. 2-00 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 గాంధీవధ (హిందీ), 7-30 కర్ణాటక సంగీత కచేరి, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నేను పాడవచ్చిన పాట కవిగా రవీంద్రుడు రూపకం, 10-00 బసవరాజ్ రాజగురు: శాస్త్రీయ సంగీత్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 పి. విశ్వనాథం: వీణ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 రేడియో సంగీతగోష్ఠి ఎల్. సరోజ పంకజం గోపాలస్వామి, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 కె. ఆర్. ప్రేమ, కె.ఆర్. గోదామణి, 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 నృత్యసంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము, 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమికపాఠశాలలకు, 12-10 కార్మికుల కార్యక్రమము, 1-00 డి. పాండురంగరాజు, 1-30 లలితసంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరి, 8-55 ఢిల్లీనుండి రిలే 9-00 ఆం-వా, 9-15 నృత్యసంగీతం 9-30 నేను పాడవచ్చిన పాట కవిగా రవీంద్రుడు, 10-00 డి. పాండురంగరాజు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రామవరంలో క్రొత్త సినిమా ప్రారంభం

కొత్తగూడెం, డిసెంబరు 6

రామవరములో శ్రీబొడ్డురామారావుచే నిర్మించబడిన శ్రీనివాసటాకీసుకు జిల్లాకలెక్టరు శ్రీశ్రీనివాసాచారి ఈ నెల 25వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. తర్వాత జిల్లా పరిషత్ స్కూలు పిల్లలకు మిఠాయి పంపకం పేద ప్రజలకు అన్నదానం జరిగింది. పురప్రముఖులకు స్థానికాధికారులకు టిపార్టీ ఇవ్వబడింది. శ్రీవేంకటేశ్వర మాహాత్మ్యం ఫిలిం ప్రదర్శన కూడా జరిగింది.

మంచిర్యాల మున్సిపల్ అధ్యక్షతకు శ్రీ నరసింహారెడ్డి

మంచిర్యాల, డిసెం 6

మంచిర్యాలటౌన్ మున్సిపాల్టీ సభ్యులు 10మంది సమావేశమై అధ్యక్ష పదవికి పోటీచేసేందుకు శ్రీ జి. నరసింహారెడ్డిని అభ్యర్థిగా ఎన్నుకున్నారు. మొత్తం కౌన్సిలర్ల సంఖ్య 17. అధ్యక్ష ఎన్నిక డిసెంబరు 20న జరుగుతుంది.

పోలీసుశతాబ్ద్యుత్సవాల సబబు

రాజ్యసభలో హోం మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, డిసెం 6

ఈ వేళ రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జోసెఫ్ గుప్త అట్టోబరులో పోలీసు శతాబ్ద్యుత్సవాలు జరుపడంలోని సబబు ఏమిటి నిప్రశ్నించారు. పోలీసు వ్యవస్థ యేర్పాటై 100 సంవత్సరాలైందని అందులో బాలాభాగం విదేశీపాలన క్రిందనే గడిచి పోయిందని శ్రీ గుప్త అభ్యంతరం చెప్పారు.

దానిపై హోం మంత్రి లాల్ బహద్దర్ శాస్త్రి జవాబిస్తూ ఈ అభ్యంతరాన్ని కానే మొదట తనసోటిలో ప్రస్తావించి ఉన్నానని ఆ యినాపోలీసు వ్యవస్థ మున్ముందు నిర్వహించాల్సిన విధులపై యీ ఉత్సవ సందర్భముగా ప్రాముఖ్యం కల్పించబడినందున సబబేనని భావించానని తెలిపారు.

చేనేత మగ్గాల రిజిస్ట్రేషన్

1962 మార్చి 31 వరకూ గడువు పొడిగింపు

బొంబాయి, డిసెం 6

చేనేత పరిశ్రమ విస్తృతిని తెలుసుకోడానికి దేశములో అన్ని చేనేత మగ్గాలను రాష్ట్రాల అధికారముచే నమోదు చేయించడానికిగాను జవుళి పారిశ్రామిక (చేనేత మగ్గాల ద్వారా ఉత్పత్తి) కంట్రోలు ఉత్తర్వు (1958) క్రింద నూలుతో వస్త్రాలునేసే చేనేత మగ్గాల నమోదుకు 1961 మార్చి 31వ తేదీలోగా దరఖాస్తులు పంపుటకు వాలనీ అయితే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అభ్యర్థనలను పురస్కరించుకొని, అఖిల భారత చేనేత మండలి సిఫార్సుపైనా ప్రభుత్వము ఆ ఉత్తర్వుకు సవరణ జారీ చేసిందని భారతప్రభుత్వ జవుళిశాఖ కమీషనర్ కార్యాలయము నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

దాని ప్రకారము 1961 డిసెంబరు 1 వ తేదీన చేనేత మగ్గాలతో పనిచేసే ప్రతివ్యక్తి రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు పొందేందుకు 1962 మార్చి 31 వ తేదీనగాని అంతకుముందుగాని దరఖాస్తు పెట్టుకోవాలి. ఈ గడువు ఏ పరిస్థితులలోనూ పొడిగించబడదనీ అందువల్ల ప్రతి ఒక్కరూ స్వీయ ప్రయోజనముదృష్ట్యా రాష్ట్రాలలోని అధికారులకు దరఖాస్తులు పెట్టుకొని తమవద్ద నున్న మగ్గాలను రిజిస్టరు చేయించుకోవాలని ఆ ప్రకటనలో కోరబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రయివేటుఉపాధ్యాయ సంఘ విజ్ఞప్తి

విజయవాడ, డిసెం 6

ప్రాథమిక నిర్బంధవిద్యను ప్రవేశపెట్టకముందు, పెట్టినతర్వాత కూడా ప్రభుత్వమునకు తమ జీవనోపాధికి ఎట్టి ఆటంకము కలుగకుండా చూడవలయునని, పదే పదే ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయుటయేకాక స్వయంగా కలసి చెప్పుకున్నప్పుడు మీకు ఎట్టి హామీ కలిగించమని విద్యామంత్రి, తదితర మంత్రులు హామీ ఇచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఉపాధ్యాయ సంఘము తెలుపుతున్నది.

ఈ విషయమున అధికార ప్రకటన చేసి, ప్రయివేటు ఉపాధ్యాయుల భయాందోళనలు పోగొట్టవలసినదిగా సంఘము కోరుతున్నది. ఇంతవరకు ఆ హామీలకు సంబంధించిన ఎట్టి అధికార ప్రకటన జరుగలేదు. ఈ పరిస్థితివల్ల పలు ప్రాంతములలో ప్రయివేటు పాఠశాలలలోని పిల్లల సంఖ్య తగ్గినదనీ కొన్ని ప్రాంతములలో పాఠశాలలు ఎత్తివేయబడినవి కూడా అనీ తెలుపబడింది.

కనీసము తుది అసెంబ్లీ సమావేశములో నయిననూ తమకు మేలు చేకూరు అధికార ప్రకటనచేసి, తమ జీవనోపాధిని సుస్థిరము చేయగలరని తాము ఆశిస్తున్నామని విజ్ఞప్తి చేయబడింది.

ప్రయివేటు ఉపాధ్యాయులు సంఘములుగా ఏర్పడనీ, శాఖలలో సంఘములుగా ఏర్పడవలెననీ ప్రభుత్వముతో సాధక బాధల విషయములను సంప్రదించుటకొరకయి హైద్రాబాదుకు రాయబారముగా వెళ్ళదలచినట్లు ప్రతి ఉపాధ్యాయుడు 5 రూపాయలు తక్కువలేకుండా యద్దనపూడి లక్ష్మీనరసింహారావు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఉపాధ్యాయ సంఘము, విజయవాడ-3 చిరునామాకు పంపవలెననీ ప్రకటనలో ఉంది.

సారా దుకాణాలనుండి విస్కీబుడ్లు మాయం

హైదరాబాదు, డిసెంబర్ 6

జంట నగరాలలోని సారా దుకాణాలనుండి కొన్నాళ్ళుగా విస్కీ బాటిల్లు దొంగిలించ బడుతున్నాయని నగర పోలీసుకు ఫిర్యాదు అందింది. దొంగల పట్టుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నది.

పారిశ్రామిక సంబంధాల సంఘం

హైద్రాబాద్, డిసెంబర్ 6

పారిశ్రామికరంగంలో పత్రికా, చక్కెర పరిశ్రమలలో పారిశ్రామిక సంబంధాల సంఘాలను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్రివిధ సభ్యులు గల యీ సంఘములకు, కార్మిక శాఖ కమిషనరు అధ్యక్షులుగాను కార్మిక శాఖలోని సహాయ కార్యదర్శులలో ఒకరు యీ సంఘం కార్యదర్శిగాను వ్యవహరిస్తారు. యజమానుల ప్రతినిధులు పరివారల ప్రతినిధులు సమాన సంఖ్యలో ఉంటారు. ప్రతివారినుండి ముగ్గురికన్నా తక్కువ కాకుండా 5 గురికన్నా యెక్కువకాకుండా సభ్యులు ఉంటారు. యజమానుల సంఘాలు పనివారల సంఘాలు యీ ప్రతినిధులను యెన్నుకుంటాయి. రెండు నెలలకు ఒకసారిగానీ అవసరమైతే ఎక్కువ తడవలుగాని ఈ సంఘం సమావేశాలు జరుపుతుంది.

పరిశ్రమకు సంబంధించిన సాధారణ పరిస్థితులను, ఉదాహరణకు పని వారల ఉద్యోగ పరిస్థితులు, పరిశ్రమల వారిగా స్థాయి ఉత్తర్వుల నియమావళిని రూపొందించుట, వేతనం, బోనసు పని పరిమాణం, సమ్మెలాకౌట్లకు దారితీసే యితర ప్రత్యేక సమస్యలు ఒక సభ్యుడు తెచ్చిన సమస్యను చర్చించుట (దీనిని యిద్దరు సభ్యులు బలపర్చాలి) యజమాని, లేకపనివారలకు సంబంధించి యేదైనా సమస్య చర్చకు వచ్చినప్పుడు ఆసంఘములో పీఠపీఠిని యెవరూ సభ్యుడుగా లేకపోతే వారినే సమావేశానికి ఆహ్వానిస్తారు. సంఘం నిర్ణయాలను సభ్యులందరూ పాటించాలి. పరిశ్రమల సమస్యలు సంఘం పరిశీలనలో ఉన్న కాలములో పారిశ్రామికంగా ప్రశాంతిని నెలకొల్పాలి.

కైరోలో విశ్వకవి శతజయంతి ఉత్సవాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

కైరోలో సుప్రసిద్ధ నైల్ హిల్టన్ హోటలులో టాగూర్ వారోత్సవాన్ని సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి సయ్యద్ యూసఫ్ నవంబరు 11 న ప్రారంభించారు. ఈ ఉత్సవానికి అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వమంత్రులు, ఉన్నతాధికారులు, ప్రముఖ రచయితలు, గ్రంథకర్తలు, విద్యావేత్తలు, రాయబార కార్యాలయోద్యోగులూ మొదలైన వారితో సభ్యులు మొత్తం సుమారు 500 మంది హాజరయ్యారు. ఈ వారోత్సవాన్ని కళ, సాహిత్య, సాంఘిక శాస్త్రాల ప్రభుత్వ ఉన్నతాధికారసంఘం ఏర్పాటు చేసింది.

ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీయూసఫ్ శ్రీటాగూర్ ఉన్నత ఆదర్శాలను ప్రశంసించి మానవ జాతి వారసత్వంగా మానసిక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని విశ్వకవి ఎలా ప్రచారము చేసింది వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్యజిత్ రాయ్ టాగూర్‌పై తీసిన చలన చిత్రం ప్రదర్శించారు. భారత రాయబార కార్యాలయ సిబ్బందివారి పిల్లలూ టాగూర్ రచనలను పఠించారు.

నవంబరు 12వ తేదీన కైరోలోని ఆధునిక కళా వస్తు ప్రదర్శన శాలలో ఏర్పాటైన టాగూర్ వర్ణ చిత్రాలు, ఫొటోలు ఇతర ప్రచురణల ప్రదర్శననుకూడా అరబ్ ప్రభుత్వ విద్యా మంత్రి శ్రీ యూసఫ్ ప్రారంభించారు.

ఈ వారం పొడుగునా సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ రేడియో టెలివిజన్ శాఖలు విశ్వకవి టాగూరుపై ప్రసంగాలు, గోష్ఠుల వంటి అనేక కార్యక్రమాలు ప్రసారం చేశాయి.

విశ్వకవి టాగూర్ శత జయంత్యుత్సవాల సందర్భంగా మిలాన్‌లో టాగూర్‌పై సత్యజిత్‌రాయ్ తీసిన చలనచిత్రం ప్రదర్శించారు. దూర ప్రాచ్యానికి చెందిన ఇటాలియన్ సంస్థ మిలాన్ శాఖ మిలాన్‌లోని మెనెథీనా క్లబ్బులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యీ చలన చిత్రం ప్రదర్శించడం జరిగింది.

టీచర్స్ వెల్ఫేర్ నేషనల్ ఫౌండేషన్ సంస్థకు రూ. 5 లక్షలు విరాళం

న్యూఢిల్లీ, డిసెం 6

ఉపాధ్యాయులసంక్షేమానికి సంబంధించిన నేషనల్ ఫౌండేషన్ సంస్థ నిధులకు భారత ప్రభుత్వం నాన్‌రిఫరింగ్ పద్దుక్రింద రూ. 5 లక్షలు విరాళమివ్వడానికి నిశ్చయించిందని కేంద్ర విద్యా మంత్రి నిన్న లోక సభలో చెప్పడం చారు.

ఈ ఫౌండేషన్ సంస్థ ఒక ధర్మ నిధి సంస్థగా రిజిష్టరు చేయబడుతుందని ఆయన శ్రీ నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు.

.....

యుధాంట్ హంగెరీ పర్యటన

న్యూయార్కు, డిసెం 6

హంగెరీ పర్యటనకై నమితిఉన్నత కార్యదర్శి యుధాంట్ ఆహ్వానాన్ని అంగీకరించినట్లు ప్రకటింప బడింది.

"సాధుజీదీక్ష విరమణకై ప్రభుత్వం పూనుకోవాలి"

పలువురి సానుభూతి ప్రకటనలు

హైదరాబాదు, డిసెంబర్ 6

నల్లగొండజిల్లా మద్యనిషేధసంఘం కన్వీనర్ శ్రీ శివలెంకల భద్రిదేవ్ క్రింది పత్రికా ప్రకటన గావించుచున్నారు:

"తెలంగాణా 9 జిల్లాలలో మద్యనిషేధం కొరకై శ్రీ సాధు సుబ్రహ్మణ్యము 22-11-1961 నుండి కోటగిరి గ్రామమున ఉపవాసముగా యున్న విషయం విన్నతర్వాత నాకు 1947 సంవత్సరమునకు పూర్వపు తెలంగాణా జ్ఞాపకం వచ్చినది. నాటి తెలంగాణా నిరంకుశ ప్రభుత్వాంబుధిను రాసముద్రములో మునుగుతు తేలుతువున్న సమయమున మహాత్మా గాంధి మహత్తరశక్తి వలన మరియు వారి ఆదేశానుసారం తెలంగాణాలో శ్రీ స్వామి రామానందతీర్థ స్టేటు కాంగ్రెసు అధ్యక్షతన ప్రజలంతా మద్యపాన నిషేధం కొరకు కాళ్లను గొట్టి కల్లుసారాయి అమ్మకాన్ని ఆపివేశారు. తర్వాత మహాత్ముని అడుగుజాడలలో నడచే కాంగ్రెసు ప్రభుత్వం తెలంగాణా ప్రజలను పీల్చి పిప్పిచేసే కల్లు, సారాయిని తక్షణం చట్టరీత్యా ఆపివేయక ఇంతవరదాకా దానివలన వచ్చే ఆదాయంతో టి. ఏ, డి.ఎ.లు తీసుకుంటూ ప్రజలలో చేమిటో మరచిపోయినది.

తెలంగాణా సుద్ధరించుటకై అవతరించిన ఉప ముఖ్య మంత్రి యగు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ప్రభృతులు అధికారంలో యుండగ శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు తెలంగాణా వాసులకై తమప్రాణాలు బలియివ్వవలసిందేనా? తెలంగాణా మునిగిపోయింది. దాన్ని సుద్ధరించాలి అనే నినాదాలు అప్పుడప్పుడు బయలుదేరేవి తమతమ గద్దెలు గదిం నప్పుడేయని ఎందుకు భావించగూడదు? శ్రీ డి. సంజీవయ్యగారు కోటగిరి గ్రామం వెళ్ళి శ్రీసాధుజీని కలుసుకున్నప్పుడు తెలంగాణా ప్రాంతీయ సభవారు యీ మద్యనిషేధముపట్ల తమ యభిప్రాయము సుముఖంగా యున్నదని తెలిపితే తక్షణం మద్యపాన నిరోధ చట్టం ప్రభుత్వం అమలులో పెడుతుందని సెలవిచ్చారు. ఐతే తెలంగాణా రీజనల్ కమిటీవారు తెలంగాణాలోని 9 జిల్లాలలో మద్యపాననిషేధ చట్టాన్ని కోరరా? ఆంధ్రరాష్ట్రమున 11 జిల్లాలలో కల్లు సారాయి త్రాగడం చట్టరీత్యా నేరమైతే తెలంగాణాలోని ప్రజలు కల్లు సారాయి త్రాగడం పుణ్యమైనదనా?

అయితే ప్రస్తుతం తెలంగాణా ప్రాంతీయ కమిటీవారు తక్షణం తెలంగాణా వాసులకు తమ అభిప్రాయం తెలుపవలసిన అవసరం ఎంతైనా యున్నది. గాన శ్రీ అచ్యుతరెడ్డిగారు తమ కమిటీ వారితో విచారించి తక్షణం శ్రీ ముఖ్యమంత్రిగారికి తెలిపిన, శ్రీ సాధుసుబ్రహ్మణ్యంగారిప్రాణాలు దక్కుతవి.

మహబూబ్‌నగర్ నుండి శ్రీయుతులు లింగవరం శ్రీనివాసరావు, బి. రంగయ్య, పల్లెర్ల జానకిరామశర్మ ఇలా వ్రాస్తున్నారు:

"దండి సత్యాగ్రహి, గాంధీజీ అనుయాయి, సుప్రసిద్ధ సర్వోదయ నాయకుడు శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు తుదకు ఆమరణ ఉపవాసదీక్ష ప్రారంభించిరి. అనేక పర్యాయాలు ప్రభుత్వాధినేతలకు తెలంగాణాలో మద్యనిషేధాన్ని విస్తరింప చేయవలయునని, ఈ విశాలాన్నుండి బీదప్రజలను రక్షించవలయునని ఆవేదనపడి, పదయాత్రి ప్రారంభించి, యిప్పుడు ఆమరణ నిరసనము పూనిరి. ప్రభుత్వాధినేతలు ఏవేవో సాకులు చెప్పి, ఆర్థికంగా తెలంగాణా దెబ్బతింటుందని, గీత పారిశ్రామికులు నిరుద్యోగులగుదురని ప్రజ్ఞావాదము చేయుచు కాలయాపన చేయుచున్నారు. అనేక హత్యలు, దోపిడీలు ఈ మూలముగా జరుగుచున్న సంఘటనలు పత్రికలలో వ్రాస్తూనే ఉన్నారు. పంచాయతీ రాజ్యము సఫలము కావాలన్నా, గ్రామ స్వరాజ్య మేర్పడి పటిష్టము కావాలన్నా, మద్యపాన నిషేధము జరుగనిదే సాధికారదని, మంత్రులు, నాయకులు యెంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది. మొన్న జరిగిన పంచాయతీ యెన్నికలలో కల్లుసీపాల ఆటలే జరిగినదనువది జగద్విదితము. అంతా కండ్లారా చూచి, చెవులారా విని, ఉపేక్ష వహించడం, రానున్న సాధారణ యెన్నికలలో మద్యాన్ని పుపయోగించి, ఓట్లు సంపాదించుదురు దేశముకంటే మరేమీ కాదని చెప్పవలసివచ్చుచున్నది. మన తెలంగాణా నాయకులుకూడా రాజకీయపుటెత్తులలోపడి తమ స్వార్థసాధనకు, అన్ని దురలవాట్లకు మూలకారణమైన మద్యనిషేధాన్ని అమలు పరచుటకు ఒక్కుమ్మడిగా ప్రభుత్వముపై ఒత్తిడి తేలేకపోవటం తెలంగాణా ప్రజల దౌర్భాగ్యమనే చెప్పవలయును. మొన్న నేరేపల్లి నుండి నసాధూజీ ఆమరణ దీక్షపూనడం సామాన్య విషయం కాదని, ప్రభుత్వం తొందరగా తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలని నిర్మాణ కార్యకర్తలు, నిర్మాణసంస్థలు, గ్రామపంచాయతీలు ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి యీ బ్రహ్మరాక్షసిని తొలగించి ప్రజలను రక్షించగలరని వినతి చేయుచున్నాము.

బాదర్ఘాట్ మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎన్. దేవయ్య ఇలా ఒక ప్రకటన చేశారు:

"సుమారు రెండు వారాల నుండి పత్రికలలో శ్రీ సాధు సుబ్రహ్మణ్యం గారు తెలంగాణాలో మధుపాన నిషేధాన్ని ప్రభుత్వం అమలుపరచవలెనని నిరాహారదీక్ష తీసుకున్నారు. వారు చాల బలహీనులైనారని పత్రికలలో వార్తలు వస్తున్నవి. కాని ప్రభుత్వము ఏమాత్రము వారి గురించి సానుభూతి కనపరచుటలేదు. ఆంధ్రప్రదేశ్‌ముఖ్య మంత్రి శ్రీసంజీవయ్య మరిఇతరముఖ్య అధికారులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం గారి ఈ మంచి కార్యమును సఫలము చేయగలరని ప్రార్థిస్తున్నాను."

ప్రఖ్యాత అమెరికన్ పింగాణీ పరిశ్రమ కళాఖండాల ప్రదర్శనం

హైద్రాబాద్, డిసెంబరు 6

ప్రస్తుతం భారతదేశంలో మూడు నెలల పాటు పర్యటిస్తున్న ప్రఖ్యాత పింగాణీ పరిశ్రమ నిపుణురాలు మిస్ బీట్రిస్ వుడ్ తాను తయారు చేసిన పింగాణీ సామగ్రిని హైద్రాబాదులో డిసెంబరు 18 మొదలు 17 వ తేదీ వరకు ప్రదర్శిస్తుంది.

హైద్రాబాద్‌లోని ఆల్-ఇండియా హాండ్ క్రాఫ్ట్స్ బోర్డు (దక్షిణ మండలం) వారి యాజమాన్యం క్రింద ఈ పింగాణీ ప్రదర్శన తిలక్ రోడ్‌లోని సరోజినీ దేవి హాల్‌లో జరుగుతుంది. ప్రతి రోజు ఉదయం 9-30 గంటలు మొదలు మధ్యాహ్నం 12 గంటల వరకూ, సాయంత్రం 4-30 మొదలు 8 గంటలవరకూ ఆ ప్రదర్శనను అందరూ సందర్శించవచ్చు. మిస్ వుడ్ ఇలాంటి ప్రదర్శనలను ఢిల్లీ, లక్నో, పాట్నా, కలకత్తా నగరాలలో ఇంతకు ముందే జరిపింది.

ఈ అమెరికన్ పింగాణీ పరిశ్రమ నిపుణురాలు గత 22 సంవత్సరాలుగా పింగాణీ, మట్టి పాత్రల పరిశ్రమలో అద్భుతానుభవం సంపాదించింది.

హుస్సైనీఆలం ఉప ఎన్నిక

హైద్రాబాద్, డిసెంబర్ 6

హుస్సైనీఆలం మున్సిపల్ నియోజకవర్గంలో జరుగనున్న ఉపఎన్నికలో పోటీచేయ తలచు అభ్యర్థుల నుంచి పార్టీ టిక్కెట్లకై వచ్చే దరఖాస్తులను యీనెల 11వ తేదీ సాయంత్రంగంటల వరకు హైద్రాబాదు నగర కాంగ్రెసు సంఘం స్వీకరించ నిశ్చయించింది. అభ్యర్థిత్వానికై దరఖాస్తు పెట్టగోరు వారు స్థానిక కాంగ్రెసు కార్యాలయములో నిర్ణీతఫారాలు పొందవచ్చునని నగర కాంగ్రెసుసంఘం ఒక ప్రకటన చేసింది.

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, డిసెం 7

బంగారం	121-25
ఆర్నోల్ చీప్	121-50
సవరణ	95-00
వెండి	209-00
చిల్లర	2-12

హోమియోపాథియాన్ సంపూర్ణ రామాయణం

గేవాకలర్‌లో (హిందీ) 11 వ వారం

కృష్ణా

గుల్జార్ హౌజ్, హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00 9-30.

5వవారం: సైదియా-వరంగల్. తదుపరిమార్పు: సుందర్-ఖమ్మం

(తెలుగు చిత్రం)

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం

ఎ. జి. ఫిలిమ్స్:

ఓ పెరాహౌస్

తా: సరోజాదేవి, అజిత్, కె. ఎన్. సింగ్, మారుతి, లలితాపవార్.

నిర్మాత:- ఎ. ఎ. నదీద్‌వాల.

దర్శకత్వం:- పి. ఎల్. సంతోషి:

సంగీతం: చిత్రగుప్త

లిబర్టీ హైద్రాబాద్ — ప్రకాశ్ హైద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-30, 9-30.

సుధా పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం!

రాజశ్రీ వారి

శభాష్ రాజా

దర్శకుడు: రామకృష్ణ

తా: నాగేశ్వరరావు, కాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక.

అశోక్ హైద్రాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 6-15, 9-30

మార్కండేయ వరంగల్ — రమేష్ నిజామాబాద్

శశిమహల్ - రాయచూర్

శ్రీ రాజరాజేశ్వరీ పిక్చర్స్ నిడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

రఘురామ్ ఫిలిమ్సు:

తండ్రులు కొడుకులు

తా: కృష్ణకుమారి, కాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైద్రాబాద్), నూతన నటి "శారద"

దీపక్ - హైద్రాబాద్ — రాజేశ్వర్ - సికింద్రాబాద్

రెండు థియేటర్లలోను 8 ఆటలు: 8-00, 6-15, 9-30.

లక్ష్మి- వరంగల్.

—వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

4వ సంయుక్త వారము!

తా: జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హర్‌నాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.

డైరెక్టర్: సి. ఎస్. రావు

హైదరాబాద్ మూవీస్ వారి

పెళ్లికానిపిల్లలు

దర్శకత్వం: సి. యస్. రావు

సాగర్ - హైద్రాబాద్ — చిత్రా - సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30. — ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్. — శ్రీ ప్రభాత్ - నిజామాబాద్.

—రామకృష్ణా పిక్చర్సు రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ విడుదల.

అమోఘమైన చికిత్స

జమ్మివారి లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

వ్యాధి లక్షణాలను ఆదిలోనే గుర్తించండి:

జమ్మివారి లివర్‌క్యూర్ ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా సరఫరా. వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్

సంప్రదింపులతో నేగో వా సమస్య పరిష్కారం

విలేఖరుల గోష్ఠిలో అర్జెంటైనా అధ్యక్షుని ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెం 6

భారతదేశము ప్రపంచసమస్యలను పరిష్కరించుటకు వాటి పరిష్కార మార్గాల నన్వేషించుటకయి విశేష కృషి చేయటమేకాక ప్రజాస్వామ్య వ్యవస్థ క్రింద మానవ జాతి జీవన ప్రమాణాలను పెంపు చేయుటకు కూడా శ్రద్ధ తీసుకొంటున్నదని అర్జెంటైనా అధ్యక్షులు డా॥ ఫ్రాండిజి ఈవేళ భారతదేశము అనుసరిస్తున్న విధానాలను ప్రస్తుతించారు.

ఆయన విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆర్థికాభ్యున్నతిని సాధించడానికి భారతదేశము మహత్తర కృషి ప్రయత్నాలు మానవ జాతికి విలువయిన అపూర్వ అనుభవాలుగా రూపొందాయని యి వి, యితర దేశాల ప్రజలు వారి వారి జీవనప్రమాణాలను పెంపుచేసుకొనుటకయి సాగించే ప్రయత్నాలకు ప్రాముఖ్యము వహించే ఉత్తమ ఆదర్శాలు కాగలవన్న భావాన్ని వ్యక్తము చేశారు. భారతదేశము శక్తిసంపన్నం కావడానికి విధిగా సహాయపడవలసిన బాధ్యత అగ్రదేశాలమీద వున్నదని ప్రపంచ శాంతిని పరిరక్షించుటకయి భారతదేశము అన్ని విధాలా బలపడవలసిన అవసర మున్నదని డా॥ ఫ్రాండిజి పేర్కొన్నారు.

భారతదేశ విదేశరాజనీతిని ప్రస్తావించి అమెరికా అంతర్భాగముగా వున్న కారణాన అర్జెంటైనా కొన్ని ఒప్పందాలకు కట్టుబడి వుంటున్నప్పటికీ తమ దేశము భారత విదేశ రాజనీతి మార్గాలను ప్రశంసిస్తున్నదని అర్జెంటైనా అధ్యక్షులు స్పష్టము చేశారు. శాంతి పరిరక్ష నిరాయుధీకరణ లాంటి ముఖ్య సమస్యల విషయములో భారతదేశము తీసుకొనే నిర్ణయాలతో అర్జెంటైనా యే కీళవించి వాటిని ఆమోదిస్తున్నదని ఆయన తెలియచేశారు.

భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ఉభయ దేశాలమధ్య ఉన్న వ్యత్యాసాలు (భేదాలు) ప్రధాన సమస్యలు విషయములో యీ రెండు దేశాలు యేకంకావడానికి అవరోధాలు కాజాలవని డా॥ ఫ్రాండిజి చెప్పారు. భారత్ అర్జెంటైనా దేశాలు రెండూ ప్రజాస్వామ్య వ్యవస్థ క్రింద త్వరితముగా ఆర్థిక సాంఘికాభ్యున్నతిని సాధించాలన్న ఒకే దృక్పథాన్ని లక్ష్యాలను కలిగి ఉన్నాయన్నారాయన.

లాటిన్ అమెరికా దేశాలగురించి డా॥ శాస్త్రి తెలిసిన అభిప్రాయాన్ని గురించి పత్రికా విలేఖరులు దృష్టికి తేగా ఆయన మార్క్సులెనిన్ మహాశయుల సిద్ధాంతాలను అభిమానించు వ్యక్తియని, అర్జెంటైనా అధ్యక్షులు పేర్కొన్నారు. తమ దేశము ప్రజాస్వామ్యానికి కట్టుబడి దేశ స్వాతంత్ర్యము, ఆర్థిక సాంఘిక అభివృద్ధిని ప్రజాస్వామ్య పద్ధతులలో సాధించుటకై కృషి చేస్తున్నదని ఆయన వివరించారు.

గోవా విషయములో పోర్చుగీసు ప్రభుత్వ మనుసరిస్తున్న వైఖరిపట్ల అభిప్రాయాన్ని తెలుపుమని విలేఖరులు ఆయనను అడిగిన ప్రశ్నకు యిచ్చిన జవాబులో ప్రజలందరికి స్వయము నిర్ణయాధికారము కల్పించబడాలని అందరితోపాటు నా మూకోరుకున్నామన్నారు. ప్రపంచములో వలస విధానము అమలులో ఉండేందుకు మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.

యుద్ధప్రమేయంలేని శాంతియుత వాతావరణమందు సమస్యలను పరిష్కరించుటకై జరిగే సలహాలు సంప్రదింపులు శ్రేయోదాయకములని తాము విశ్వసిస్తున్నామని డా॥ ఫ్రాండిజి అన్నారు. ఇండియా పోర్చుగల్ దేశాలమధ్యవుండే సమస్యలు సంప్రదింపుల ద్వారా పరిష్కారమయ్యే అవకాశమున్నదని మీరు భావిస్తున్నారా అని పత్రికా ప్రతినిధులు అడిగిన మరో ప్రశ్నకు ఆయన యిచ్చిన జవాబులో సలహాలు సంప్రదింపులద్వారా అన్ని సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్న ఆశతోనే వున్నానని వీటిద్వారా ఇండో పోర్చుగల్ దేశాల సమస్య పరిష్కారం కాగలదని యింకా నమ్ముతున్నానని అర్జెంటైనా అధ్యక్షులు చెప్పారు. బలప్రయోగమనేది ఆఫ్రుదళకు చెందిన దని తాము విశ్వసిస్తున్నామంటూ వాస్తవాని కీసమస్య యిండియా పోర్చుగల్ దేశాలకు సంబంధించిన వ్యవహారమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.

వలసతత్వ విధానానికి వ్యతిరేకముగా శాంతిని పరిరక్షించుటకై ఇండియా పోర్చుగల్ దేశాలు తమ సంభాషణలను సాగించగలవని తాము తలుస్తున్నామని ఆయన చెప్పారు.

చైనా భారత దేశాల సరిహద్దు వివాదంలో చైనా అనుసరిస్తున్న వైఖరిని గురించి అర్జెంటైనా అధ్యక్షులు డా॥ ఫ్రాండిజి, ప్రధాని నెహ్రూ ప్రభృతి ఒకరిభావాల నొకరు వ్యక్తం చేసుకోవడమే జరిగింది. ఉభయులు యీఅంశంపై కూలంకషంగా చర్చలు జరుపలేదు.

పౌరసన్మానం

భారత దేశపు ఆధ్యాత్మిక శక్తి స్వీయ భవిష్యత్తుకు, దేశపురోగతికి యీ దేశ ప్రజలు చేస్తున్న మహత్తరకృషి అర్జెంటైనా ప్రజలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించుటకయి జరుపుతున్న ప్రయత్నాలకు దోహదముకాగలవన్న అభిప్రాయాన్ని అర్జెంటైనా అధ్యక్షులు డా॥ అర్టోఫ్రాండిజి వ్యక్తముచేశారు.

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నిన్న ఎర్రకోటలోని దివాన్-యి-ఆం ప్రాంగణములో డా॥ ఫ్రాండిజికి పౌర సన్మానము చేసింది. సన్మాన సభలో ఆయన తమ ప్రసంగములో అర్జెంటైనాలో 20 మిలియన్ల జనాభా వున్నదని వారంతా దేశస్వాతంత్ర్యం కొరకు దక్షిణ అమెరికా సాంఘిక, ఆర్థిక రాజకీయాభ్యున్నతికి సాగిస్తున్న కృషి నిరవధికముగా నిర్వహిస్తారన్నారు.

భయము, దైన్యస్థితి, అజ్ఞానములు మంచి మానవజాతి విముక్తి చెందిన వాడు యావత్ప్రపంచ ప్రజ యేకస్థాయి నందుకోడానికి పిలేర్పడుతుంది. ఈ విషయములో భారత దేశము అపార కృషి చేయడానికి కారణభూతులైన మహత్తరవ్యక్తిగా మహాత్మాగాంధీని పేర్కొని ఆయనకు నివాళులర్పిస్తున్నానని కరతాళధ్వనుల మధ్య అర్జెంటైనా అధ్యక్షులు అన్నారు. విశ్వశాంతిని, మానవ ప్రేమను వాంఛిస్తున్న ప్రజలకు మహాత్మాగాంధీజీ ఆత్మ అండదండగా నిలిచి వుంటుందని విశ్వసిస్తున్నామన్నారాయన.

డా॥ ఫ్రాండిజి సన్మాన సభకు ప్రధాని నెహ్రూ హాజరయినారు. లాటిన్ అమెరికా దేశానికి చెందిన తొలి అధ్యక్షులు డా॥ ఫ్రాండిజి భారతదేశానికి రావటము పల్లె లాటిన్ అమెరికాతో భారతదేశానికున్న సంబంధాలు పెరగటానికి పిలేర్పడిందని పేర్కొని అర్జెంటైనా అధ్యక్షునికి విదేశీ ప్రముఖునిగాకాక ఒక మిత్రుడుగా మిమ్మాహ్వానిస్తున్నామని ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రధాని నివాసంలో ఆతిథ్యం

తరువాత అర్జెంటైనా అధ్యక్షులు డా॥ ఫ్రాండిజికి ప్రధాని నెహ్రూ తమ నివాసములో ఆతిథ్యమిచ్చారు. ఆతిథ్య విందులో డా॥ ఫ్రాండిజి, ప్రధాని నెహ్రూల మధ్య ఆశించిన విధంగా మూజువాణి సంభాషణలు జరగలేదు. పార్లమెంటు సమావేశాల హడావుడిలో ప్రధాని నెహ్రూ తీరుబడి లేకుండా వున్నారు. విందుకూడ అనుకొన్న వేళకు జరుగకుండా తరువాత జరిగింది. అర్జెంటైనా అధ్యక్షులు ప్రధాని నెహ్రూ యీ రోజున సమావేశమై చర్చలు సాగించగలరని భావించబడుచున్నది. నిన్న వీరుభయుల సమావేశము ముగియడానికి 65 నిమిషాలు పట్టింది. ఈ వ్యవధిలో యీ ప్రముఖులు అంతర్జాతీయ, రాజకీయ వాతావరణము గురించి ఒకరి అభిప్రాయాల నొకరు వ్యక్తముచేసుకొని వుండవచ్చునని తలంచబడుచున్నది.

రాజ్‌ఘాట్ సందర్శన

అర్జెంటైనా అధ్యక్షులు డా॥ ఫ్రాండిజి దంపతులు తమ పర్యటనలో పాల్గొనవచ్చిన పరివారముతో కలసి నిన్న ఉదయము రాజ్‌ఘాట్‌ను సందర్శించి బాపూజీసమాధిపైపుష్పగుచ్ఛాన్నుంచి మహాత్మాగాంధీ పట్ల తమకుగల భక్తి ప్రపత్తులను ప్రకటించారు. ఈ సందర్భములో డా॥ ఫ్రాండిజి సమాధి ఆవరణలో "లపచో నీగ్రో" అనే మొక్కను నాటారు.

డా—

కనయాలాల్ నానాభాయ్ దేశాయి మృతి

న్యూఢిల్లీ, డిసెం 6

లోకసభ మాజీ సభ్యుడు కనయాలాల్ నానాభాయ్ దేశాయ్ పట్ల సానుభూతి సూచకంగా లోకసభలో నేడు ఒక నిమిషం పాటు మౌనం వహించనయినది.

కనయాలాల్ నేటి ఉదయము సూరత్‌లో మరణించారు. ఈయన రాజ్యాంగ నిర్మాణసభ ప్రొవిన్షియల్ పార్లమెంటులోగూడ సభ్యులుగా పని చేశారు.

...—

అడ్లాయ్ స్టీవెన్సన్

న్యూయార్, డిసెం 6

1962 లో అమెరికా సెనేటుకు పోటీచేయరాదని తాను నిశ్చయించుకున్నట్లు అడ్లాయ్ స్టీవెన్సన్ నిన్న తెలిపాడు. తాను ఇటీవల ప్రెసిడెంటు కెన్నడితో జరిపిన చర్చలవల్ల తాను విదేశాంగ వ్యవహారాల రంగంలోనే ఎక్కువ దేశసేవ చేయగలనని ధృవపడుతున్నదని కూడా అతడన్నాడు.

చంద్రమండలం చేరే తొలిమానవుడు

తానే కావాలని గగారిన్ ఆకాంక్ష: హయిద్రాబాద్‌లో ఘనస్వాగతం

(మూ. వి.)

హైద్రాబాదు, డిసెం 6

చంద్రమండలం మీద దిగే ప్రథమ మానవుడు తానే కావాలని ప్రథమవ్యోమగామి మేజర్ యూరీ గగారిన్ నేడిక్కడ అన్నాడు.

నేటి ఉదయం యూరీ గగారిన్ భార్యతోను రష్యా రాయబారి జెనిడ్జోవ్‌తోను కలిసి విమానంలో హైదరాబాద్ చేరాడు. విమానాశ్రయములోనే ఆయన విలేఖరుల గోష్ఠిలో పాల్గొన్నాడు. రావలసిన పైలంకన్న రెండు నిమిషాలు ముందే గగారిన్ విమానం చేరింది. రాష్ట్రవిద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. బి. పి. పట్టాభి రామారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, గవర్నర్ సైనిక కార్యదర్శి మేజర్ గడాక్, హైద్రాబాద్ మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు, ఐ.జి.పి. శ్రీ ఎ. కె. కె. నంబియార్ లుస్వాగతమిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకమిటీ, కిసాన్ సభ, రాష్ట్రశాంతి సంఘం, తదితర సంస్థలవారు గగారిన్ దంపతులకు పుష్పమాలలు వేశారు.

గగారిన్ హైద్రాబాదు రాగానే తొలి కార్యక్రమంగా విలేఖరులగోష్ఠి ఏర్పాటైంది. విమానాశ్రయంలో జరిగిన ఆ గోష్ఠిలో మాట్లాడుతూ గగారిన్ భారతీయుని కూడా అంతరిక్ష యాత్రకెప్పుడు తీసుకుపోతారన్న ప్రశ్నకు జవాబుగా నిర్దిష్టమైన తేదీ చెప్పజాలననీ ఏడాదో రెండేళ్ళాపట్ట వచ్చునని అయినా ఇండియాలోజరిగే శాస్త్రీయ ప్రగతినిబట్టి ఇండియా రష్యా సంబంధాల్ని బట్టి అది ఆధారపడి ఉంటుందనీ అన్నాడు. గగారిన్ అంతరిక్షయాత్ర ఒక క్రీడా విజయముగా భావిస్తున్నట్లాలేక శక్తి సామర్థ్యాల ప్రదర్శనగా భావిస్తున్నట్లా అన్న ప్రశ్నకాతడు అటువంటిక్లిష్ట వ్యవహారం విజయవంతం కావడము కేవలం క్రీడా విజయం కాజాలదన్నాడు.

మరికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ గగారిన్ తన అంతరిక్ష యాత్రకు ప్రపంచశాంతికి కృశ్చేవ్ ముడిపెట్టడం ద్వారా అంతరిక్ష విజయాల్ని రష్యా శాంతియత్నప్రయోజనాలకు వినియోగిస్తుందని తేట తెల్లం చేయబడుతున్నదన్నారు. రష్యా చంద్రమండలంలోగాని మరింకే ప్రదేశంలోగాని సైనిక స్థావరాన్ని ఏర్పరచదలచడము లేదని గగారిన్ తెలిపాడు. తన భార్య కోరినట్లయితే తానామె నుకూడా అంతరిక్ష యాత్రకు తీసుకుపోతానని ఒక ప్రశ్నకాతడు జవాబిచ్చాడు.

రష్యా ప్రకటించగల అనంతర ఆశ్చర్యకరవిషయం యేమిటని ప్రశ్నించగా వేచి ఉండి చూడండి అని గగారిన్ జవాబిచ్చాడు.

గోష్ఠిప్రారంభంలో గగారిన్ తనను భారత దేశానికి ఆహ్వానించినందుకు ప్రధాని నెహ్రూకు, భారతప్రజలకు, ఇండోసోవియట్ సాంస్కృతికసంఘానికి కృతజ్ఞతలు తెలిపాడు.

విలేఖరుల గోష్ఠి అనంతరం గగారిన్ దంపతులు రాజభవన్‌కువెళ్ళారు. అక్కడ వారు గవర్నర్ అతిథులుగా నేడు ఉంటారు. కలకత్తా నుండి నేడిక్కడికివచ్చినగగారిన్ తన తొమ్మిదిదినాల భారత పర్యటన పూర్తి చేసుకొని రేపు కొలంబో వెళ్ళుతాడు.

.....

'చైనాఅంటేఏమిటో తెలుస్తున్నది'

ఇండియాపై బెదిరింపును గూర్చి అమెరికా వ్యాఖ్య

వాషింగ్‌టన్, డిసెం 6

కమ్యూనిస్టుచైనా - భారత దేశాల మధ్య యేర్పడిన సరిహద్దువివాదాన్ని గురించినప్రశ్నకు జవాబిస్తూ అమెరికా స్టేట్‌శాఖ ప్రతినిధి ఒకరు భారతదేశం మీదికి చైనా సైన్యాన్ని పంపిస్తానడం వల్ల చైనా అంటే ఏమిటో తెలుస్తున్నదనీ ప్రపంచంలోని హేతువాదులందరూనిరసింపక తప్పదనీ అన్నాడు.

భారతప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగంలోనే అన్ని విషయాలూ వ్యక్తమౌతున్నాయనీ చైనా దృక్పథాన్ని గురించి తాము ప్రత్యేకం వ్యాఖ్యానించవలసిన అవసరమే మీ లేదనీ కూడా ఆ ప్రతినిధి అన్నాడు.

—

పోర్చుగల్ అక్రమవ్యాపారిమృతి

బొంబాయి, డిసెం 6

భారత దేశానికి పోర్చుగల్ మండి దొంగచాటుగా సరుకుల చేరవేసే ముఠాకు చెందిన ఒకవ్యక్తి భారత సరిహద్దు పోలీసు శాల్పులకు గురై మరణించాడు.

లేఖావళి

చేనేతమాండలిక వృత్తిపదకోశం ఆర్యా!

ఆంధ్రప్రభుత్వం తరఫున సాహిత్య అకాడమీవారు "చేనేత మాండలిక వృత్తి పదకోశము"నుతయారుచేయుటకు తిరుపతి యూనివర్సిటీ తెలుగు రీడరుగారి ఆధ్వర్యమున మొదలుపెట్టినట్లు తెలియుచున్నది. ఇందుకు సాహిత్య అకాడమీవారిని అభినందించుచున్నాను. కానీ యీ పదకోశమును తయారుచేయుటలో అకాడమీవారు సాహిత్య వేత్తలనే కాక, చేనేత వృత్తులయందు భాగుగా అనుభవమున్న చేనేతవారి సహాయము కూడ తీసుకొనుటవసరమని భావిస్తున్నాను.

భారతదేశములో పురాతనకాలము నుండివున్న యీ పరిశ్రమలో ఎన్నో మార్పులువచ్చి ఔన్నత్యమును ప్రాశస్త్యమును పొందినది. మాండలికముగా నున్న పదముల భేదముల సంగతి అటుంచి, ఒకే ప్రాంతములో నున్న చేనేత కులాలవారు ఒకే పరికరమును పనిని పలురకముల పేర్లతో పిలుచుచుందురు. నూలు నేతమాత్రమే కాక, నిల్కునేత, ఉన్నినేత, గోతాముల నేత, తివాచీలనేత, చాపలనేత, నవారునేత మొదలయినవన్ని చేనేతకుచెందినవి. సాదా, పేటు కుప్పడము, బుటా, మూలనేత మొదలైన రకములెన్నో వున్నవి. వేదయుగము నుండి యీనాటివరకు ప్రజల ఆచార వ్యవహారములతో చేనేతకు ఎంతో సంబంధమున్నది. సాహిత్యంలోకూడ చేనేతవృత్తికి చెందినపదాలు, పద్యాలు, పాటలు, వర్ణనలున్నవి. చేనేతకు కావలసిననూలు, పట్టు, ఉన్ని, రంగు రసాయనములు వాటి ఉత్పత్తి విధానములో వచ్చినమార్పులు కలంకారి, రంగుల అద్దకము, వడుకు పరిశ్రమ, పన్నెలు, అచ్చులు కట్టుట వగయిరా చేనేత అనుబంధ వృత్తులను గూర్చి సంపూర్ణమైన విజ్ఞాన ముండేటట్లుగా చేనేత మాండలికవృత్తి పదకోశమును తయారుచేయవలసియున్నది. అందుకే వృత్తిలో సుభవముండి చేనేత విషయములు బాగుగా తెలిసి సవారిని సహాయకులుగా తీసుకొనవలెనని విజ్ఞప్తి చేసున్నాను. ఇట్లు

అక్కల కోటయ్య

2-12-61 పేరాల

మెసర్స్ కల్పసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం.4412

హైద్రాబాదు, డిసెంబర్ 6

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుంటలు బియ్యం	49-00 51-50
గుజ్జులు	52-00 54-00
నెం. 19 నెంబర్లు	49-00 58-00
దొడ్డు బియ్యం	46-00 48-00
గర్కలు	47-00 50-00
వానకరాంలు	51-00 54-50
బంగారు తీగెలు	66-00 68-00
గొట్టెబియ్యం	41-00 44-00
24 నెంబర్లు	67-00 69-50
ఎస్.కె.కె. బియ్యం	66-00 68-00
కొత్తసాంబర్లు	57-00 62-00
పాతసాంబర్లు	68-00 88-00
కుసుమ బియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	28-00 33-00
చట్టి జొన్నలు	33-00 36-50
తెల్లజొన్నలు	37 00 41-00
పసుపు	128-00 132-00
కందులు పెద్దవి	39-00 48-00
కందులు చిన్నవి	35-00 36-50
మినుములు	59-00 63-00
సెనగలు	45-00 50-00
పెసలు	38-00 42-50
ఉలవలు	29-00 34-00
తెల్లం	32-00 40-00
మిరపకాయలు	80-00 160-00
చింతపండు	80-00 140-00
ఉల్లిగడ్డ	15-00 21-50
యెల్లిగడ్డ	95-00 105-00
తెల్లనువ్వులు	105-00 120-00
ఆముదాలు	63-00 65-00
ధనియాలు	57-00 65-00
కుసుమలు	44-00 48-00
యిలాతిపల్కు పెద్దది	95-00 105-00
యిలాతిపల్కు సం॥ 18	76-00 79-00
బన్సి గోధుమలు	52 00 62-00
శర్బతి గోధుమలు	49-00 55-00
పత్తిగింజలు	35-00 38-50
కందిపప్పు పెద్దది	39-00 42-00
కందిపప్పు చిన్నది,	33-00 34-00
సెనగపప్పు	50-00 62-00
మినుపపప్పు	80-00 82-50
పెసరపప్పు	59-00 61-00
పల్కునూనె 10 కిలో	18-12 18-25
కల్నిపిండి	28-50 28-62
అనుములు	38-0-0 42-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము.

7 కొత్తఇంజనీరింగ్ కళాశాలలు 49 పాలిటెక్నిక్‌లు

మూడవ ప్రణాళికా కాలంలో శ్రీకాకుళంలో ఒక పాలిటెక్నిక్

న్యూఢిల్లీ, డిసెం 6

మూడవ ప్రణాళిక క్రింద ఏడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు 49 పాలిటెక్నిక్‌లు నెలకొల్పుతారు. ఈ ఏడు ఇంజినీరింగు కళాశాలలుభగల్పూర్, గోరఖ్పూర్, కలకత్తా, జల్పాయ్‌గురి, బొంబాయి, అమరావతి, కాధమంగళము, కేరళలలో స్థాపిస్తారు. పాలిటెక్నిక్‌లు సంబంధించి డిప్లొమా కోర్సుల నిమిత్తం మొత్తం 81 సంస్థలకు సవరించిన రాష్ట్ర ప్రణాళికలలో చేర్పడం జరిగింది. వాటిలో 49 సంస్థలు ఎక్కడెక్కడ నెలకొల్పబడేదీ అంతిమంగా నిర్ణయించడం జరిగింది. ఈ 49 పాలిటెక్నిక్‌లలో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో స్థాపించబడుతుంది.

ఈ విషయాలు లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వ శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖమంత్రి ప్రొఫెసరు హుమాయూన్ కబీర్ సర్వశ్రీ రామకృష్ణన్ గుప్తా, మధుసూదనరావులు అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ తెలియజేశారు.

విశ్వవిద్యాలయాలకు నమోనా శాసనం

భారత దేశంలోని విశ్వవిద్యాలయాల స్వయం నిర్ణయాధికారం విషయములో మార్గదర్శకంగా ఉండడానికై ఒక నమూనా శాసనం తయారు చేసే విషయం భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నారు.

ఇందుకు సంబంధించివచ్చిన ప్రతిపాదనలను విశ్వవిద్యాలయ గ్రాంట్లసంఘం అధ్యక్ష కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి, ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్‌లతో కూడిన ఒక జట్టు పరిశీలిస్తుంది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం అధ్యక్షులు డా॥ డి. ఎస్. కోఠారి అధ్వర్యాన ఏర్పడే మరో సంఘం కూడా పరిశీలిస్తుంది.

ఈ విషయాలు లోకసభలో కేంద్ర విద్యాశాఖ మంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి, సర్వశ్రీ రామకృష్ణన్ గుప్తా, డి.సి. శర్మలు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

సిలోన్ రేడియో కార్యక్రమాలు

సిలోన్ రేడియో కార్యక్రమాలను వయోజనులకంటే, ముఖ్యంగా, బాలురేఎక్కువగా వింటున్నారనితెలుస్తోందనీ, అయితే, వాటి జనరంజకత్వాన్ని తెలుసుకునేందుకు సమగ్రమైన, శాస్త్రీయమైనసర్వే జరగలేదనీ కేంద్ర సమాచార, రేడియో శాఖా మంత్రి, డాక్టర్ బి. వి. కేస్కర్ యీవాళ లోకసభలో శ్రీ రామేశ్వర్ శాంతియా అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెప్పారు.

కేంద్రమంత్రి తన సమాధానంలో యింకా యీవివరాలు తెలియజేశారు.

భారతదేశంలో తయారయ్యే వస్తువులను గురించి ప్రకటనలు ఆ రేడియో కార్యక్రమాలలో ప్రసారమవుతున్నాయి. సిలోన్ రేడియో ద్వారా ప్రకటనలు ప్రసారం చేయడానికి అనుమతించిన సొమ్ము చెల్లింపు వివరాలిచ్చి. 1959- రు. 2,48,519. 1960- రూ. 2,78,548. ఎగుమతుల ప్రోత్సాహానికి దోహదం చేస్తుందికాబట్టి, విదేశాలలో భారతీయ సరుకుల అమ్మకానికి సంబంధించిన ప్రకటనలకు సొమ్ము చెల్లింపు అనుమతించబడుతోంది. భారతదేశంలో తయారైన సరుకులను భారతదేశంలో అమ్మడానికి సంబంధించిన ప్రకటనల ప్రసారం చేయడానికి సొమ్ము చెల్లింపు అనుమతించబడడంలేదు.

.....

నిండు పేరోలగంలోనే కత్తిపోట్లు

చాప్రా, డిసెంబర్ 6

చాప్రాఫస్టుక్లాస్ మెజిస్ట్రేటు బి.ఎన్.సిన్హా కోర్టుచేంబర్ లోనే ఒక కేసువిచారిస్తుండగా కోర్టు సిబ్బంది పోలీసుల సమక్షంలోనే కత్తితోపొడవబడినాడు. దుండగీడు మెజిస్ట్రేటు దగ్గరికి వెళ్ళి అకస్మాత్తుగా పైబడి కత్తితో పొడిచాడు. సిన్హా తీవ్రమైన గాయాలతో ఆస్పత్రిలో చేర్పబడినాడు.

—

మంచిర్యాల మున్సిపాల్టీ ఎన్నికలు

మొత్తం 17 స్థానాలకు కాంగ్రెసు గెలుపు

మంచిర్యాల, డిసెం 6

మంచిర్యాల సిటీ మున్సిపాల్టీకి 1 గురు మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులు మున్సికయ్యారని వెలువడిన వార్తను యెన్నికల్ పార్టీ అధ్యక్షులు శ్రీ లక్ష్మీకాంతం, పౌర కాంగ్రెసుకమిటీ కన్వీనర్ శ్రీ కె.వి. రమణయ్య ఖండిస్తూ అన్ని స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులే యెన్నికయ్యారని ఒక పత్రికా ప్రకటన చేశారు.

"మున్సిపాల్టీ మొత్తం స్థానాలు 7 అన్ని స్థానాలలోను కాంగ్రెసువాదులే గెలిచారు. రెండు స్థానాలకు పోటీ చేసిన కమ్యూనిస్టు సానుభూతిపరులు, మరో రెండు స్థానాలకుపోటీ చేసిన మండల్ కాంగ్రెస్ అభ్యర్థుల, ఉపాధ్యక్షులువీగిపోయారు. ఎన్నుకోబడిన 17 గురి పేర్లు దిగువ నీయబడినవి".

"శ్రీయుతులు ఎస్. లక్ష్మీకాంతం వి. వెంకటరావు, ఎం. బాలాయణ అమినద్దీన్, జి. నరసింహారెడ్డి, జి. లింగయ్య, జి.హన్మంతరావు, అంజయ్య అహమద్ హుసేన్, కె.వి.రమణయ్య రామకిషన్, వి. ముత్తయ్య, ఏ.రఘురాములు, ఎస్. బేలయ్య ఎ. జి. గౌడ్, కే. రాజం, అర్జున్ రావు".

"పై అభ్యర్థులందరూ కాంగ్రెస్ వాదులే. మున్సిపాల్టీ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు యింకా అభ్యర్థుల యెంపిక కాలేదు." అని వారి పత్రికా ప్రకటనలో వుంది.

—

సహాయక్ ఫైనాన్స్ & ఇన్‌వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

(1961 లో ఇండియాలో సాపితం)

రిజిష్టర్డ్ ఆఫీసు: ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్- (ఆం. ప్ర.)

పై కంపెనీ యొక్క చట్టబద్ధమైన సమావేశము కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయము "ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్స్" సుల్తాన్‌బజార్, హైద్రాబాద్-(ఆం ప్ర) యందు 29-12-1961 శుక్రవారం సా॥ 4-0 గం॥ జరుపబడి చట్టబద్ధమైన రిపోర్టును పరిశీలించుట:-

సభ్యులులేక ప్రాక్సీలు సమావేశమునకు హాజరుకావలెనని కోరబడుచున్నది. ఏ సభ్యుడయిన సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును. లేక తన తరపున ప్రాక్సీని నియమించవచ్చును. అట్టి ప్రాక్సీకంపెనీ సభ్యుడయి వుండనవసరములేదు.

బోర్డు అనుమతిన

మద్రాసు 1-12-1961 } ఆర్. కృష్ణస్వామి కార్యదర్శి.

రేపు 2-30 నుండి గొప్ప విడుదల

సాహసోపేత కృత్యములతో నిండిన అద్భుత కథావస్తువు

శేఖర్ ఫిల్మ్స్:

చిన్నన్న శపథం (తెలుగు)

దర్శకత్వం: టి. ప్రకాశరావు. (ఇల్లరికం ఖ్యాతి)

తారాగణం:- బి. సరోజాదేవి, తెమిసిగణేశన్, నంబియార్.

కమల్- హైద్రాబాద్. అజంతా- సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

చంద్రమండలం చేరే తొలిమానవుడు

తానే కావాలని గగారిన్ ఆకాంక్ష: హయిద్రాబాద్‌లో ఘనస్వాగతం

(మూ. వి.)

హైద్రాబాదు, డిసెం 6

చంద్రమండలం మీద దిగే ప్రథమ మానవుడు తానే కావాలని ప్రథమవ్యోమగామి మేజర్ యూరీ గగారిన్ నేడిక్కడ అన్నాడు.

నేటి ఉదయం యూరీ గగారిన్ భార్యతోను రష్యా రాయబారి జెనిడ్జోవ్‌తోను కలిసి విమానంలో హైదరాబాద్ చేరాడు. విమానాశ్రయములోనే ఆయన విలేఖరుల గోష్ఠిలో పాల్గొన్నాడు. రావలసిన పైలంకన్న రెండు నిమిషాలు ముందే గగారిన్ విమానం చేరింది. రాష్ట్రవిద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. బి. పి. పట్టాభి రామారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, గవర్నర్ సైనిక కార్యదర్శి మేజర్ గడాక్, హైద్రాబాద్ మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు, ఐ.జి.పి. శ్రీ ఎ. కె. కె. నంబియార్ లుస్వాగతమిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకమిటీ, కిసాన్ సభ, రాష్ట్రశాంతి సంఘం, తదితర సంస్థలవారు గగారిన్ దంపతులకు పుష్పమాలలు వేశారు.

గగారిన్ హైద్రాబాదు రాగానే తొలి కార్యక్రమంగా విలేఖరులగోష్ఠి ఏర్పాటైంది. విమానాశ్రయంలో జరిగిన ఆ గోష్ఠిలో మాట్లాడుతూ గగారిన్ భారతీయుని కూడా అంతరిక్ష యాత్రకెప్పుడు తీసుకుపోతారన్న ప్రశ్నకు జవాబుగా నిర్దిష్టమైన తేదీ చెప్పజాలననీ ఏడాదో రెండేళ్ళాపట్ట వచ్చునని అయినా ఇండియాలోజరిగే శాస్త్రీయ ప్రగతినిబట్టి ఇండియా రష్యా సంబంధాల్ని బట్టి అది ఆధారపడి ఉంటుందనీ అన్నాడు. గగారిన్ అంతరిక్షయాత్ర ఒక క్రీడా విజయముగా భావిస్తున్నట్లాలేక శక్తి సామర్థ్యాల ప్రదర్శనగా భావిస్తున్నట్లా అన్న ప్రశ్నకాతడు అటువంటిక్లిష్ట వ్